

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 03, మార్చి 2024 | 16 పేజీలు


## ఎన్నికల విధులకు నోడల్ అధికారులు....

# సంసిద్ధం కావాలి

16 పేజీలో



■ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులపై భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు విడుదల చేసిందని వాటిని నోడల్ అధికారులకు

# తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్లు

2వ పేజీలో..




- మార్చి 11న ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- స్థలం ఉంటే 5లక్షల సహాయం
- లేకుంటే స్థలంతో పాటు 5లక్షలు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లు
- నెరవేరనున్న పేదల సొంత ఇంటి కల

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేదలకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఇండ్లు తప్ప కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గూడు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నేరవేరాక పోగా పేదలు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసి ఎదురుచూసి వేసారిపోయారు.

కాగా ఎన్నికల ముందు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవపరమైన ఏర్పాట్లు చేయాలని శనివారం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం శ్రీమతి సోనియా గాంధీ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని శనివారం సచివలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర గృహ నిర్మాణ

- వరంగల్ బల్దియాలో మేయర్‌పై తిరుగుబావుట
- స్వపక్ష కార్పొరేటర్ల వ్యతిరేక గళం
- సొంత పార్టీ నేతలే అవిశ్వాసానికి రంగంలో సిద్ధం చేస్తున్నారంటూ ప్రచారం
- చర్చనీయాంశంగా మారిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, కౌన్సిలర్ల తీరు

2 లో..



# మునిసిపాలిటీలో... ముసలం

*వరంగల్, ప్రభాతవార్త :*

గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీలో ముసలం పుట్టింది. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన మేయర్ గుండు సుధారాణిపై అదే పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, కౌన్సిలర్లు తిరుగుబావుటకు సిద్ధమయ్యారు. మేయర్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య నెలకొన్న విభేదాలు తారస్థాయికి చేరడం.. వారంత కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి ఇటీవల రహస్య సమావేశమవడం చర్చనీయంశమైంది. వీరు మేయర్, డిప్యూటీ మేయర్‌ను దించేందుకు అంతర్గతంగా వ్యూహ రచన చేసినట్లు తెలిసింది. వీరిపై అవిశ్వాసం పెట్టాలంటే మే 6వ తేదీ వరకు ఆగాలి. కానీ, రెండు నెలల ముందే తిరుగుబావుటా మొదలైంది.

**35 మంది రహస్య సమావేశం..**

మేయర్ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని మొత్తం 66 మంది కార్పొరేటర్లలో సోమవారం 35 మంది కార్పొరేటర్లు వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో అంతర్గత సమావేశం నిర్వహించారు. వీరిలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీకి చెందిన వారు కూడా ఉన్నారు. ఈ సమావేశం వాడీవెడిగా సాగింది. మేయర్ సొంత పనులు, సొంతం ఆదాయం చూసుకోవడం తప్ప కార్పొరేటర్లను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మేయర్, టౌన్‌ప్లానింగ్, పన్నుల విభాగం అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులపై ఆక్రోశం వెళ్లగక్కారని సమాచారం. ఆమె ఒంటెద్దు పోకడలతో తమకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. త్వరలో జరిగే బడ్జెట్ సమావేశలకు ముందుగానే రెండు రోజుల పాటు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాలని కార్పొరేటర్లు తీర్మానించినట్లు తెలిసింది. సమావేశంలో అభివృద్ధి, నిధులు, ప్రజా సమస్యల గురించి ప్రస్తావన జరిగాకే బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని అనుకున్నట్లు సమావేశం. లేనిచో బడ్జెట్ సమావేశాన్ని బహిష్కరించనున్నట్లు నిర్ణయించుకున్నారని తెలిసింది.

**అవిశ్వాసం నిజమే..**

ఇటీవల పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డితో రహస్య సమావేశం జరిపారని స్వపక్ష నేతలే బయటపెట్టారు. ఈ సమావేశంలో

# ప్రభుత్వ ఆసుపత్రిలో 'మందు విందు'

2 లో..

**తొర్రూరు, మార్చి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిని పబ్‌గా మార్చేశారు. చెతస్కోప్ పట్టాల్సిన చేతులు మందు గ్లాస్ పట్టారు. ఆపరేషన్ ధియేటర్‌ను బర్త్‌డే పార్టి క్లబ్‌గా మార్చేసి మందు విందుతో చిందేశారు. మైమర్చిన వైద్యులు డిజే సౌండ్ మోతలతో డాన్సులు చేస్తూ సంబరాల్లో మునిగి తేలారు.




- అపరేషన్ థియేటర్లో బర్త్‌డే వేడుకలు
- అస్పత్రికి అన్ని వైపుల తాళాలు
- డ్యాన్సుల్లో మునిగి తేలిన వైద్యులు

# మేడారం హుండీల్లో దొంగనోట్ల కలకలం

- రెండవ రౌండ్‌లో వెలుగు చూసిన వ్యవహారం
- ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు
- దీనిని బట్టి చూస్తే జాతరలో దొంగనోట్ల ముఠా చెలామణి

*మేడారం, ప్రభాతవార్త :*

మేడారంలోని హుండీల్లో దొంగనోట్ల ముఠా కలకలం రేపింది. మహాజాతరలో భక్తులు కానుకలు వేసేందుకు హుండీలను ఏర్పాటు చేశారు. కోట్లాది మంది భక్తులు సందర్శించారు. ఈ క్రమంలో వందలాది హుండీలను గద్దెల వద్దనే కాకుండా ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు.

2 లో..



# మునిసిపాలిటీలో ముసలం

**మొదటి పేజి తరువాయి :**

కార్పొరేటర్లు తమ గోడు వెళ్లబోసుకున్నట్లు తెలిసింది. ఎన్నో కష్టాలకు ఓర్చి బీఆర్ఎస్ కార్యకర్తలు గుండు సుధా రాణిని మేయర్‌గా చేశారని ఎమ్మెల్యే ధర్మారెడ్డి తెలిపారు. అలాగే ఇప్పటికే మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరబో తున్నారన్న ప్రచారం జరుగు తోంది. ఈ క్రమంలోనే ఆమె పార్టీ మారినా..మారక పోయినా అవి శ్వాసం తీర్మానం పెడుతామని ఎమ్మెల్యే స్పష్టం చేసినట్లు తెలిసింది. మేయర్ కాలనీ సమస్యలు పట్టించుకోవడం లేదని.. కార్పొరేటర్లను కూడా ఇబ్బంది పెడుతున్నారని.. ఈ క్రమంలోనే అవిశ్వాసం పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగు తుంది. మేయర్‌పై అవిశ్వాసం విష యంలో ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యాలు బీఆర్ ఎస్‌లో ప్రకంపనాలు సృష్టించాయి.






**'హస్త'గతం కోసమే..**

వరంగల్ బల్దియాలో కాంగ్రెస్ పాగా వేసేందుకు సిద్ధమవుతుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్‌లో బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ, వర్ధన్నపేట, పరకాల నియోజక వర్గాలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ కేతనం ఎగురవేశారు. ఈ క్రమంలో బల్దియాను కాంగ్రెస్ చేజిక్కించేందుకు వ్యూహాలు పన్ను తుంది. ఇటీవల బల్దియాలో జరుగుతున్న పరిణా మాలు చూస్తుంటే నిజమేనని అనిపి స్తోంది. ఏకంగా మేయర్ కాంగ్రెస్ చేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే ఇటీవల బీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ చేరగా, మిగతా చాలా మంది బీఆర్ఎస్ కార్పొటర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. దీంతో పాటు తాజా పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారనుంది. ఏదేమైనా వరంగల్ బల్దియాలో ఇరుపార్టీల రాజకీయం రసవత్తరంగా సాగుతుంది.



# ప్రభుత్వ ఆసుపత్రిలో "మందు విందు"

**మొదటి పేజి తరువాయి :**

రోగులకు సేవ చేసేందుకు కనీసం కనీకరం కూడా చూపని వైద్యులు మందు విందు అనగానే కొందరు వైద్యులు వైద్యసిబ్బంది ముఠాగా ఏర్పడి డాన్సులతో హోరెత్తించారు. రోగులను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఆస్ప త్రికి తాళాలు వేసి వైద్య ్యలు చిందులు వేయడం విశేషం. కొంత మంది అధికారుల్లో తాను నిర్వర్తించే విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారు.సంబందిత శాఖలో ఉన్నతా ధికారి అంటే తాను నిర్వర్తించే డ్యూటీలో ఉన్నతాధికారి అనే విషయాన్ని మర్చిపోయి,కింది స్థాయిలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మందిలించేది పోయి,తనకోసం,తనను పొగడడం కోసం విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలం దించాల్సిన సమయమైనా సరే తాను ఉన్నతాధికారి కాబట్టి మిమ్మల్ని ఎవ్వరు ఏమనరు కప్పండి శాలువలు,పెంచండి సౌండ్ బాక్సుల పాటలమోత,కొట్టండి



చప్పట్లు,వేయండి డ్యాన్సులు,చేయండి ఏంజాయ్ అంతా మనదే...అంతా మనమే...డివిజనంతా నేనే...ఐ డోంట్ కేర్.. ఆడందే ఆట,పాడందే పాట అన్నట్లు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పెద్దాసుపత్రిలో స్వయంగా డిప్యూటి డిఎంఅండ్‌ఎచ్‌ఓ మురళీధర్ బర్త్‌డే వేడుకలను..రోగుల ప్రాణాలకు శస్త్ర చికిత్సచేసి రోగి ప్రాణాలను కాపాడే అస్పత్రిలో దేవాలయం లాంటి ఆఫరేషన్ థియెటర్లో అస్పత్రికి అన్ని వైపుల తాళాలు వేసి,సౌండ్ బాక్సుల మోతలు,వైద్యుల డ్యాన్స్‌లు, అరుపులు,పెడ బొబ్బలతో బర్తుడే వేడుకలు చేసుకున్న అ ఉన్నతాధికారి గొప్పతనం ఏలాంటిదో,రోగుల పట్ల,తాను నిర్వర్తించే తన డ్యూటీ పట్ల ఎంత శ్రద్ధ ఉందో దీనిని బట్టి




అర్ధమౌతుందని,అ సంఘటన జరుగు తున్నప్పుడు వైద్యం కోసం వచ్చిన రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్న వింతైనా సంచలనాత్మక సంఘటన తొర్రూరు డివిజన్ కేంద్రంలో చోటు చేసుకుంది.

**వివరాల్లోకి వెళితే.....**

డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ అస్పత్రిలో డిప్యూటి డిఎంఅండ్‌ఎచ్‌ఓగా మురళీధర్ కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు.శనివారం ఆయన బర్త్‌డే అయినందున అస్పత్రి అయన ఇంటిలాంటిది అని భావించాడో ఏమో ఏకంగా ప్రవేట్ పంక్షన్ హాల్‌లో చేసుకోవాల్సిన విందులు,చిందులన్నింటిని అస్పత్రిలోనే ఏకంగా అస్పత్రిలోనే బిర్యాని వండించి...మిగితా ఆటలు,పాటలన్నీ కానిస్తుండగా పెద్ద పెద్ద డిజే పాటలు పాడుతుండగా ఇస్ ద లేజెండ్ డిప్యూటి డిఎంఅండ్‌ఎచ్‌ఓ మురళీధర్ బర్తు డే శుభాకాంక్షలను మిగితా అస్పత్రి సిబ్బంది చెప్తూ,శాలువాలు కప్పడం ఇదంతా ఏమిటని,రోగులకు సేవలందిచాల్సిన అస్పత్రిలో ఇదేమిటనీ దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ప్రజలకు వైద్యం అందించేలా అస్పత్రులను తీర్చిదిద్దాలని,నేడు నిర్వహించే పల్స్‌పోలియోకు డివిజన్‌లో ఎంతమేరకు అస్పత్రి వర్గాలు ఆటోల ద్వారా ప్రచారం చేశారని,కొన్ని మండలాల్లో అలాంటి ప్రచారం జరగడం లేదని,కొంతమంది అటోలతో ప్రచారం చేయకున్నా తన స్వంత కార్లతోనే తిరిగి ప్రచారం చేసినట్లుగా చిత్రీకరించి ఇలాంటి ముఖ్యమైన ప్రక్రియను మానిటరింగ్ చేయాల్సిందిపోయి,ఇలా జల్సాలు చేసుకోవడంపై డివిజన్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత విద్యుత్ పథకం చారిత్రాత్మకం
## : జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:**

ఉచిత విద్యుత్ పథకం చారిత్రాత్మకం అని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అన్నారు. శనివారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారం భించి 0 బిల్లులను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లా డుతూ రాష్ట్రంలో అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అనేది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సువర్ణ పాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు అమావాస్, సర్ధార్‌నాయక్, కిరణ్‌కుమార్, మదన్‌రెడ్డి, విశ్వేశ్వరరావు, స్పెషల్ అఫీసర్, కరెంటు అధికారులు పాల్గొన్నారు.

## మేడారం హుండీల్లో దొంగనోట్ల కలకలం ..!

**మొదటి పేజి తరువాయి :**

కోట్లాది మంది భక్తులు సంద ర్శించారు. ఈ క్రమంలో వందలాది హుం డీలను గద్దెల వద్దనే కాకుండా ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఈ హుండీలను హన్మకొండలోని టీటీడీ కళ్యాణమండపంలోకి తరలించారు. మొదటి రౌండ్‌లో లెక్కించిన హుండీలలో నకిలీ నోట్లు బయటకు వెలువడ్డాయని తెలిసింది. రెండవ రౌండ్‌లో కూడా భారీ మొత్తంలో బయట పడ్డాయని వెలుగు చూసింది. దీనిని బట్టి చూస్తే కోట్లామంది భక్తులు వచ్చిన క్రమంలో దొంగ నోట్ల ముఠా కూడా చెలామణి అయ్యిందనే ఆరోపణలు వస్తున్నాయి. దేవతల గద్దెలను భక్తులు సందర్శించే క్రమంలో గేట్లను మూసి బయట నుంచే దర్శనం చేయిం చారు. అంతకు ముందుగా భక్తులను నేరుగా గద్దెలపైకి వెళ్ళారు. దేవతలను దర్శించుకుని తమ కానుకలను హుండీలలో వేశారు. అంతే కాకుండా నిలువెత్తు బంగారం మొక్కుల రూపంలో కూడిన ముడు పులను హుండీలలో వేశారు. ఈ క్రమంలోనే భారీ మొత్తంలో కూడిన హుండీల్లో కానుకలు పడ్డాయి. హుండీలలో పడిన కానుకల్లో నోట్ల రూపంలో ఈ కానుకలు పడ్డాయనడానికి నిదర్శనంగా హుండీలల లెక్కింపులో వెలుగు చూశాయి. హన్మకొండలోని టీటీడీ కళ్యాణమండపంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ క్రమంలో దొంగనోట్ల కాగితాలు కూడా వెలుగు చూశాయి. అంబేద్కర్ ఫోటోతో కూడిన నోట్ల రూపంలో బయటపడడం కలకలం రేపింది. దీనిని బట్టి చూస్తే జాతరలో కూడా దొంగ నోట్ల ముఠా చెలామణి అయ్యిందనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిఘా విభాగం అధికారులు నోట్ల లెక్కింపులో బయట పడిన నకిలీనోట్ల వ్యవహారంపై విచారిస్తే కానీ ఈ వ్యవహారం బయట పడుతుందని తెలుస్తుంది.



## తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్లు

**మొదటి పేజి తరువాయి :**

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారులు నరేందర్‌రెడ్డిలు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబందించిన మార్గదర్శకాలపై సమిక్షా సమావేశం నిర్వహించారు. అసలైన లబ్ధిదారులకు ఈ పథకం అందేలా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశగా 3500ల ఇండ్లను మంజూరి చేయాలని సూచన ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్తింటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు అందించనున్నట్లు సీఎం తెలిపారు. దీనికి సంబందించిన నిబంధనలను సిద్దం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని వివిధ రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం సూచించారు. తప్పనిసరిగా ఒక వంటగది టాయిలెట్ ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. .

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీపీ

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:**

అనుముల మండలం హజారీగూడెం గ్రామంలో మండల అభివృద్దిన 15వ ఫైనాన్స్ అభివృద్ధి కింద అంగన్‌వాడీ ప్రహారీ గోడ నిర్మాణ పనులను అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం శనివారం ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు మండల ఎంపీపీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ జబిన్‌జలీల్‌పాష, షేక్ జానీ, భాస్కర్‌రావు, పోషం శ్రీనివాస్‌రెడ్డి, స్వామివెంకట్‌రెడ్డి, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుంటక సైదిరెడ్డి, కూన్‌రెడ్డి భాస్కర్‌రెడ్డి, కుంటిగొర్ల సతీష్,వంశీ, అహ్మద్ హుస్సైన్, అర్మీ వెంకట్‌రెడ్డి, చీమట నాగయ్య, మోదాల అంజనేయులు, జానపాటి భాస్కర్, శీలం రాజ్‌కుమార్, విజేందర్‌రెడ్డి, గణపతి, వెంకన్న, స్పెషల్ అఫీసర్ సరిత, పంచాయతీ కార్యదర్శి గిరి, అశ వర్కర్ భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చేవరకు బిజెపి పోరాటం చేస్తుంది

తొర్రూరు,మార్చి 02,(ప్రభాతవార్త

మోడీ నాయకత్వంలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కొరకు భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి బిజెపి నాయకులు ఈటేల రాజేందర్ అన్నారు.శుక్రవారం రాత్రి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో మరొసారి మోదీ సర్కార్ నినాదంతో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర ముగింపు సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులోని శక్తిస్థల్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా బిజెపికి ఓటు వేస్తే చీలిపోతుందని కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని కానీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరొసారి మోడీ ప్రధాని కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపికి ఓటు వేయ్యడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.ప్రతి ఇంటి ఆడబిడ్డకు రూ. 2500,రైతులకు 2 లక్షల రుణమాఫీ,వికలాంగుల పెన్షన్ రూ.6000,వృద్ధాప్య పెన్షన్ రూ.4000,అధికారంలోకి రాగానే అమలు చేస్తామని గొప్పలు చేప్పుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు అతిగతి లేదని అన్నారు.కేసీఆర్ 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు లక్ష రుణమాఫీ చెయ్యలేదని పేర్కొన్నారు.మానవ అద్భుత కట్టడం కాళేశ్వరం అని చెప్పుకున్న కేసీఆర్ మూడు సంవత్సరాల కాలంలోనే మూడు ఫిల్లర్లు కుంగిపోయాయని తెలిపారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ విమర్శలతో కాలయాపన చేయకుండ శాశ్వత పరిష్కారం కొరకు ఆలోచించాలన్నారు.మిడ్ మానియర్‌కు నీళ్ళు రాకపోవడంతో రైతుల పంటలు ఎండిపో తున్నాయని వెంటనే ప్రభుత్వం రైతులకు రెండవ పంట ఎండిపోకుండా ప్రత్యామా న్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు.దేశ ప్రజలు గర్వించే విధంగా అయోధ్యలో రామాలయం ఏర్పాటు చేయడమే కాకుండా గల్ఫ్ దేశంలో కూడ రామాలయాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి మోడీ అని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటు వేస్తే మురికి కుంటలో వేసినట్లేనని కావున ప్రజలు దేశ సుభిక్షంగా పురోగమించాలి అంటే నరేంద్రమోడీ నాయకత్వాన్ని బటపర చాలని కోరారు.ఈ కార్య క్రమంలో సభ అధ్యక్షులు శ్రీమాన్,జనగామ జిల్లా బిజెపి అధ్యక్షుడు దశమంతకర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యద ర్శి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి లెగా రాం మోహన్‌రెడ్డి,నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి,మహబూబ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు,ఒద్దిరాజ్ రాం చందం ్రావు,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,ప ట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లె కుమార్,అలిసేరి రవిబాబు,జిల్లా నాయకులు రంగురాము లు,సురేష్,సం తోష్,నిరంజన్ తదిత రులు పాల్గొన్నారు.



# మోడీ నాయకత్వంలోనే దేశం సుభిక్షం

## -కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బిజెపి పోరాటం చేస్తుంది..

తొర్రూరు,మార్చి 02,(ప్రభాతవార్త

,మోడీ నాయకత్వంలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కొరకు భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి బిజెపి నాయకులు ఈటేల రాజేందర్ అన్నారు.శుక్రవారం రాత్రి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో మరొసారి మోదీ సర్కార్ నినాదంతో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర ముగింపు సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులోని శక్తిస్థల్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా బిజెపికి ఓటు వేస్తే చీలిపోతుందని కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని కానీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరొసారి మోడీ ప్రధాని కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపికి ఓటు వేయ్యడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.ప్రతి ఇంటి ఆడబిడ్డకు రూ. 2500,రైతులకు 2 లక్షల రుణమాఫీ,వికలాంగుల పెన్షన్ రూ.6000,వృద్ధాప్య పెన్షన్ రూ.4000,అధికారంలోకి రాగానే అమలు చేస్తామని గొప్పలు చేప్పుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు అతిగతి లేదని అన్నారు.దేశ ప్రజలు గర్వించే విధంగా అయోధ్యలో రామాలయం ఏర్పాటు చేయడమే కాకుండా గల్ఫ్ దేశంలో కూడ రామాలయాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి మోడీ అని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటు వేస్తే మురికి కుంటలో వేసినట్లేనని కావున ప్రజలు దేశ సుభిక్షంగా పురోగమించాలి అంటే నరేంద్రమోడీ నాయకత్వాన్ని బటపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు శ్రీమాన్,జనగామ జిల్లా బిజెపి అధ్యక్షుడు దశమంతకర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి లెగా రాంమోహన్‌రెడ్డి,నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి,మహబూబ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు,ఒద్దిరాజ్ రాంచందర్‌రావు,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లె కుమార్,అలిసేరి రవిబాబు,జిల్లా నాయకులు రంగు రాములు,సురేష్,సంతోష్,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

తిరుమలగిరి సాగర్, జనవరి 02, (ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండలం నాయకునితండా, తిమ్మాయిపాలెంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్లులను ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్‌నాయక్, జిల్లా నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్, ఉపాధ్యక్షులు లాలునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, శౌరీనాయక్, హచ్చునాయక్, బిచ్యాలునాయక్, నిమ్మనాయక్, సాంబయ్య, ముని, సైదారావు, శ్రీనునాయక్, హనుమ, బాల, వస్సీ, రమేష్, రాజోలు, రంగసాయి, పాండు, జవహర్ తదితరులు ఉన్నారు.



## మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళి

అడ్డగూడూరు (ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ ప్రాంతంకు చెందిన మొట్ట మొదటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంజయ్య, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరిరావు మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# తొర్రూరు వార్త

## బిఎస్పి మండల ఉపాధ్యక్షునిగా అనిల్

చిన్నగూడూరు,మార్చి2,(ప్రభాతవార్త



బహుజన సమాజ్‌వాది పార్టీ చిన్నగూడూరు మండల ఉపాధ్యక్షునిగా మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన మల్లెపాక అనిల్‌ను నియమించినట్లు మండలపార్టీ అధ్యక్షుడు డెంకెల నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నాపై పెట్టన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

చిన్నగూడూరు,మార్చి2,(ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం శిరీష, ఉపాధ్యాయురాలు షహీమున్నిసా, వర, విద్యార్థులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

చిన్నగూడూరు,మార్చి2,(ప్రభాతవార్త

మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిన్నగూడూరు ఎస్సై రూస్సీ హెచ్చరించారు. శనివారం ఎస్సై మాట్లాడుతూ పోలీస్ పెట్రోలింగ్‌లో భాగంగా మండలంలోని కౌసల్యదేవిపల్లి నుండి మహబూబాబాద్‌కు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా, ఇతర అక్రమ వ్యాపారాలు చేసినా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆమె వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**-కాటారం సబ్ డివిజన్ వ్యాప్తంగా జయంతి వేడుకలు**

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సభన డివిజన్ పరిధిలోని మండలాలైన కాటారం, మల్హర్‌రావు, మహముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల్లో దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బడితెల రాజయ్య, పక్కల సడవలీల ఆధ్కవర్యంలో జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. కాటారం మండలకేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన జరిగిన శ్రీపాదరావు జయంతి వేడుకల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మహదేవపూర్ మండలంలోని మెట్టుపల్లి(కన్నెపల్లి) గ్రామంలో మాజీ సర్పంచ్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. కాటారం మండలకేంద్రంలోని చింతకాని మూలమలుపు వద్ద గల శ్రీపాదరావు విగ్రహానికి, కొయ్యూర్ కూడలిలో గల విగ్రహానికి, కాళేశ్వరం, మహదేవపూర్‌లలో గల శ్రీపాద విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కాటారం మండలం ఒడిపిలవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు జయంతి ఉత్సవాలను నిర్వహించారు. శ్రీపాదరావు స్వగ్రామమైన ధన్వాడ గ్రామంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. శంకరాంపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు పాల్గొన్నారు. మండలకేంద్రంలోని సువిద్య ప్రయివేటు పాఠశాలలో కరస్పాండెంట్ కొట్టె శ్రీశైలం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూతన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, ఎస్సీ సెల మండల అధ్యక్షుడు గద్దల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి, మండల కో-ఆప్షన్ మెంబర్ అజీజ్, నాయకులు మంత్రి విజయ-రాజు, కొట్టె ప్రభాకర్, బీసుల నర్సయ్య, కదారి విక్రమ్, శ్రీకాంత్ నాయక్, సుందిళ్ల ప్రభుదాస్, మేడిపల్లి కిరణ్, కుమ్మరి రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**-మండల వ్యాప్తంగా జయంతి కార్యక్రమాలు**

**-పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు**

మల్హర్‌రావు, మార్చి 2, ప్రభాతవార్త



దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, ఆయా గ్రామాల ప్రధాన కూడళ్లలో, కొయ్యూర్ కూడలీలో గల శ్రీపాదరావు విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా కొయ్యూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మన్ దండు రమేష్, ఎంపిడిఓ శ్యాంసుందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందల రాహూల్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పిఏసిఎస్ డైరెక్టర్‌లు, సీనీయర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు

**-గజమాల పూలమాలతో సత్కరించి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు**

కాళేశ్వరం, మార్చి 2, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని బస్టాండ్ కూడలి వద్ద దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మంథని ప్రాంతం నుండి అంచలెంచలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్‌గా సేవలందించిన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు మంథని ప్రాంతంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

**-అజాత శత్రువుకు గజమాల పూలమాలతో సత్కారం**

కాంగ్రెస్ శ్రేణులంత కలిసి గజమాల పూలమాలతో శ్రీపాదరావు విగ్రహన్ని సత్కరించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..సర్పంచ్ స్థాయి నుండి స్పీకర్ స్థాయి వరకు చేరుకున్న అజాతశత్రువు శ్రీపాదరావును ఆదర్శంగా తీసుకొని వారు చేసిన ఎనలేని సేవలను స్మరించుకుంటూ ముందుకెళ్దామని అన్నారు. కార్యక్రమంలో మహదేవపూర్ నాయబ్ తాసీల్దార్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఎంపిటీసీ మమత, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాపు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్, గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, మైనారిటీ సెలన జాయింట్ సెక్రటరీ షేక్ జానీ, గ్రామశాఖ ఉపాధ్యక్షులు షేక్ బాబా, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, కోశాధికారి గందెసిరి సత్యనారాయణ, బందెల సత్తమ్మ, మాజీ వార్డు సభ్యురాలు లేతకారి కవిత, సీనీయర్ నాయకులు మాచెర్ల సారయ్య, మంగాయి సదువలి, అమృతపు సారయ్య, షేక్ హైదర్, మాచర్ల అరుణ్, పెండ్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# తాసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, మార్చి 2, ప్రభాతవార్త



తాసీల్దార్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ ఖాజా మోహినోద్దిన్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహమ్మద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీపాద జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించిన లేతకారి రాజబాపు

కాళేశ్వరం, మార్చి 2, ప్రభాతవార్త



దివంగతనేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి సందర్భంగా కాళేశ్వరం బాస్టాండ్ కూడలిలో శ్రీపాద విగ్రహం వద్ద ఎస్సీ సెల్ మహదేవపూర్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాపు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు, కాళేశ్వర ఎస్సై భవాని సేన్ హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీపాదరావు జయంతి వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమైన విషయమన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్, జిల్లా మైనారిటీ సెక్రటరీ షేక్ జానీ, సీనీయర్ నాయకులు షేక్ హైదర్, సీతయ్య, మైనార్టీ నాయకులు ఫరీద్‌లు పాల్గొన్నారు.

# బ్యాగులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ లోకుల పోచక్క

కాళేశ్వరం, మార్చి 2, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం మెట్టుపల్లి(కన్నెపల్లి) గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి సందర్భంగా శనివారం మాజీ సర్పంచ్ లోకుల పోచక్క ఆధ్వర్యంలో మెట్టుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ముల్కల శోభ, మాజీ వార్డు సభ్యులు సమ్మయ్య, లక్ష్మయ్య, ముల్కల రవి, సీనీయర్ నాయకులు సంజీవరెడ్డి, పోటు జగన్, శేఖర్, దేవేందర్, పంచాయతీ కార్యదర్శి మంజూర్ పాల్గొన్నారు.



# మాజీస్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజల్లో హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారు

**- శాసనమండలి డిప్యూటి చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఎన్నో పదవీ బాధ్యతలు నిర్వర్తించి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలను అందించిన మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ఎప్పటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని శాసనమండలి డిఉ్యటి చైర్మన్ డాక్టర్ బండప్రకాష్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, తదితరులతో కలిసి బండ ప్రకాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగారలే, డీఆర్‌డీవో వై.వి.గణేష్, డిఆర్డివో నాగపద్మజ, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో డా.సాంబశివరావు, డీఎస్‌వో వసంతలక్ష్మి, అగ్రికల్చర్ జేడీ రవీందర్‌సింగ్, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు కలెక్టరేట్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



## వరంగల్ బిజెపి ఎంపీ స్థానాన్ని ప్రకటించకపోవడంతో పార్టీ శ్రేణుల్లో సందిగ్గత

ప్రభాతవార్త-సుబేదారి:



భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా 195 మందితో శనివారం తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుండి 9 పార్లమెంట్ స్థానాలకు ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసింది. దీనిలో వరంగల్ ఎంపీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో వరంగల్ పార్లమెంట్ స్థానం పై సంధ్గిత నెలకొంది కారణం వరంగల్ ఎంపీ స్థానంపై పోటీ ఎక్కువగా ఉండటం ఒక కారణంగ బిజెపి అధిష్టానం భావిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## మలుపులు ప్రమాదాలకు పిలుపులు

**-సూచిక బోర్డు లేక అవస్థలు**

**-పట్టించుకోని అధికారులు**

పరకాల-ప్రభాతవార్త:



గ్రామాలల్లో ఎలాంటి సూచిక బోర్డు లేని మలుపులతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మలుపుల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. దీంతో ఆ గ్రామం మీదుగా వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. పరకాల మండల పరిధిలోని నాగారం గ్రామంలో సుమారు ఏడు మలుపులకు సూచిక బోర్డు లేవు. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సూచిక బోర్డు లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, నాగారం గ్రామంలో మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉచిత సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-పోస్టల్ ఏఎస్పీ అనంత రామ్ నాయక్**

పరకాల, మార్చి 2, ప్రభాతవార్త

ప్రధానమంత్రి సూర్యగర్ మఫ్త్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ పరకాల సబ్ డివిజన్ ఏఎస్పీ జాటోతు అనంత రామ్ నాయక్ అన్నారు. పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ బాధ్యత తపాల శాఖకు అప్పగించిందని తెలిపారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్లేట్లను అమర్చడం ద్వారా ప్రజలపై కరెంటు చార్జీల భారం తగ్గుతుందన్నారు.

## మూడోసారి అధికారం బీజేపీదే

**-పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి**

పరకాల, మార్చి 2, ప్రభాతవార్త



నరేంద్రమోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి అన్నారు. రాబోయే కేంద్ర ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల భాగసామ్యం కావాలని..గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో భారతీయ జనతా పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల్లో 4 స్థానాల్లో విజయం సాధించిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని బలోపేతం చేస్తాం రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయమని అన్నారు.

## కేయూ రిజిస్ట్రార్‌తో చర్చలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :

కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఆరవ రోజు యూనివర్శిటీ రిజిస్రార్ ఛాంబర్‌లో కూర్చొని పార్ట్ టైం అధ్యాపకులు ధర్నాచేశారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ సోమవారం రోజు వీసీతో చర్చలు ఉంటాయని, మీ సమస్యలు పరిష్కరించడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని సానుకూలంగా స్పందించారు. పార్ట్‌టైం అధ్యాపకుల డిమాండ్లు అర్హత కలిగిన పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టర్ అధ్యాపకులుగా క్రమబద్ధీకరించాలని, పార్ట్‌టైం అధ్యాపకుల పీరియడ్ రెమ్యునరేషన్ రూ.700 నుంచి రూ.1000 పెంచాలని ధర్నా నిర్వహించారు. గత పదిహేను సంవత్సరాలుగా ప్రతినెలా జీతంలేకున్నా ఉన్నత విద్యను బోధిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల నిర్లక్ష్యం వహించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా విశ్వవిద్యాలయ అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ సమస్యలపట్ల సానుకూలంగా స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు, డాక్టర్ దేవోజినాయక్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్‌నాయక్, డాక్టర్ ఇ.రమేష్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ నవీన్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డా.మాధవి, డా.రమాదేవి, డా.నవీన్, డా.సదానందం, డా. నాయిని వినీతరెడ్డి, డా.భిక్షపతి, సరితజ్యోత్స్న, సంజీవ్ హరికుమార్, నవీన్, రవీందర్‌రెడ్డి, శ్రీధర్, సాయిశరణ్ తదితరులు పాల్గొన్నారు.




## అకాడమిక్ ఆడిట్ డీన్‌గా ఆచార్యహనుమంతు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :

కేయూ అకాడమిక్ ఆడిట్ డీన్‌గా ఆచార్య హనుమంతు ఆచార్య సమిత నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య హనుమంతు యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, రసాయన శాస్త్ర విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, బీఆర్ అంబేద్కర్ స్టడీస్ డైరెక్టర్, హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా గతంలో పదవులు నిర్వహించారు. ఆచార్య హనుమంతును పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## బీజేపీ,బీఆర్‌ఎస్ ఒక్క తాను ముక్కలే

**-ఏఐసిసి అధికార ప్రతినిధి,తెలంగాణ ఎన్నికల ఇంచార్జ్ సుజాతా పాల్**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



బిజెపి, బిఆర్ఎస్ ఒక్క తాను ముక్కలేనని ఏఐసిసి అధికార ప్రతినిధి, తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి సుజాత పాల్ అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సూజాతా పాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు తేకున్నా రాష్ట్రాలు అభివృద్ధి చేసామని, యుపిఏ ప్రభుత్వ హయంలో కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ మంజూరి చేస్తామని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాజీపేటకు మంజూరి చేసిన ఫ్యాక్టరీని తమిళనాడుకు తరలించారన్నారు. ఒబిసి డిపార్టు నేషనల్ కో-ఆర్డినేటర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ రాచరిక పాలనకు చరమగీతం పాడాలని, వరంగల్ పోరాటాల గడ్డ, మరోసారి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో మమ్ముల్ని ఆశీర్వదించండని కోరారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ అనుదినం ప్రజల్లో ఉంటున్నామని, ఆరు గ్యారంటీలానే కాదు ఇన్నాళ్ల ఆదరణకు నోచుకోని ప్రజల ఆక్రందనలను అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన డివిజన్‌లల్లో సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు.

## హరిత కాకతీయ హోటల్లో అగ్ని ప్రమాదం

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం కిచెన్‌లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి, క్షణాల్లో చుట్టుముట్టగా, హోటల్ ఆవరణ అంతా దట్టమైన పొగ ఆవరించింది, దీంతో అందులో పనిచేసే సిబ్బంది, కార్మికులు భయభ్రాంతులకు గురై బయటకు పరుగులు తీశారు. వెంటనే సిబ్బంది ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. దీంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు, అయితే ఈ ఘటనలో కిచెన్‌లోని వస్తు సామగ్రి చాలా కాలిపోయిందని, భారీగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగిందనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.



# ఎమ్మెల్యేకి వినతిపత్రాన్ని అందజేసిన సీనియర్ సిటిజన్స్

ప్రభాతవార్త-సుబేదారి:

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం హనుమకొండ జిల్లా పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఈ ప్రతినిధి వర్గం దామెర నర్సయ్య రిటైర్డ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో కలిసి నియోజకవర్గ జిల్లా పరిధిలోని ఉమ్మడి సమస్యలపై వినతి పత్రమును సమర్పించుట జరిగింది. పెరుగుతున్న వయోవృద్ధుల జనాభా, సమస్యల పరిష్కారంలో జిల్లా కేంద్రంలో వృద్ధులకు విశ్రాంతి కేంద్రంలో డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేసి వారిలో మనోధైర్యం కల్పించుట. తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ప్రభుత్వ విజ్ఞాన కేంద్రం హంటర్ రోడ్‌లోని రీజినల్ సైన్ సెంటర్లు పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందుబాటులో నుంచుటకు ముఖ్యమంత్రితో సంప్రదించి నిధులు సమీకరించుట. తెలంగాణ ఆవిర్భావమున కంటే ముందు నుండి శిల్పారామము స్థల సేకరణ నిధుల సేకరణకు నగరం చుట్టూ ప్రదక్షణ చేయనున్నారు కానీ శిల్పారామము వరంగల్‌కు తీసుకురాలేకపోయారు. ఈ కార్యక్రమంలో దామర నరసయ్య, రిటైర్డ్ డిఎస్పీ అధ్యక్షులు తేరాల యుగంధర్, కార్యదర్శి చిదురాల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి గంటి సాంబయ్య, సభ్యులు మార్క రవీందర్ గౌడ్, మేకల వెంకటయ్య, పాల్గొన్నారు.

# కేటీఆర్ మేడిగడ్డకు కాదు మెంటల్ ఆసుపత్రికి వెళ్లాలి

**కేసిఆర్ మెడకు తప్పని మేడిగడ్డ ఉచ్చు**

**బిఆర్ఎస్ నేతల జిమ్మిక్కులు నమ్మరు**

**మేడిగడ్డ కుంగుబాటుపై వితండవాదం వద్దు**

**బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్**



ములుగు, మార్చి 2, ప్రభాతవార్త :
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి మేడిగడ్డ కు కాదని, ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రికి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు ఆయన జిల్లా శనివారం జిల్లా కేంద్రంలో విలేకరు లతో మాట్లాడుతూ మేడిగడ్డ విషయంలో టిఆర్ఎస్ నేతల జిమ్మిక్కులను ప్రజలు నమ్మరని తెలిపారు. మేడిగడ్డ కుంగుబాటుపై కేటిఆర్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు వితండవాదం చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. కేసిఆర్‌కు మేడిగడ్డ ఉచ్చు ఖచ్చితంగా బిగుసుందని, మేం గిచ్చుతం మీరు జోల పాడండని రీతిలో కేటిఆర్ మాటలు ఉన్నాయని తెలిపారు. జియాలజికల్ సర్వే ప్రకారం అక్కడ డ్యాం కట్టకూడదని సేఫ్టీ అధికారులు చెబుతున్నప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెట్టి డ్యాం నిర్మించారని ఆయన ఆరోపించారు. మేడిగడ్డ వద్ద 50 మీటర్ల మేర సమస్య ఉందని కేటిఆర్ ఒప్పుకోవడం వారి అవినీతికి అద్దం పడుతుందని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జరిగిన అవినీతి అక్రమాలకు బాధ్యులైన కేసిఆర్, కేటిఆర్‌లకు చట్టం చేతిలో శిక్ష తప్పదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తిన్న వేల కోట్ల రూపాయలను చెల్లించి చేసిన తప్పులను బిఆర్ఎస్ నేతలు ఒప్పుకోవాలని, తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బాదం ప్రవీణ్ డిమాండ్ చేశారు.

# మంత్రి పొన్నంను విమర్శించే హక్కు సంజయ్‌కి లేదు

**జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు నకరకంటి మోహన్‌గౌడ్**


ఐనవోలు, మార్చి2, ప్రభాతవార్త
మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే హక్కు బండి సంజయ్‌కు లేదని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు నకరకంటి మోహన్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామ మందిరాన్ని అడ్డుపెట్టుకుని బండి సంజయ్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎన్నికలు వస్తేనే కుల మతల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ఓట్ల చీలికతో దండుకునే ప్రయత్నం చేస్తారన్నారు. గతంలో పోటీ చేసి ఓటమి పాలైతే నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మిమ్మల్ని బ్యాంకు డైరెక్టర్‌ను చేసింది పొన్నమేనని గుర్తు చేశారు. రాజకీయ లబ్ధికోసం మంత్రి కుటుంబాన్ని విమర్శించి మాట్లాడడం సరైందికాదన్నారు. ఇప్పటికైనా గౌడ బిడ్డల ఆత్మగౌరవవాన్ని దెబ్బతీసేలా ప్రసంగిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, నాయకులు ఆరెల్లి రాము, సత్యం, గడ్డం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కత్తి దేవేందర్, తాళ్లపెల్లి వెంకన్న, బండి సంపత్, బొల్లెపెల్లి సంపత్, చీకటి శ్రీనివాస్, మదూరి రాజ్, రాజు, శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, రవి, మోడం రాజు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ**

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త
సృష్టికి మూలం స్త్రీ, ఈ సృష్టిలోనే గొప్ప దృగ్విషయం మహిళలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మహిళల ప్రగతిపైనే భారత దేశ ప్రగతి ఆధారపడి ఉందన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్‌లోని ఎలక్ట్రిసిటి వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్ ప్రాంతంలోని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలను ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి విద్యుత్ శాఖ మహిళా ఉద్యోగులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులందరికీ ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి గ్రూప్ ఫొటో, సెల్ఫీలు దిగారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులనద్దేశించి మంత్రి మాట్లాడుతూ అక్కగా, చెల్లిగా, భార్యగా, తల్లిగా ఈ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని, మంత్రి మహిళల గురించి గొప్పగా అభివర్ణించారు. ప్రతి వ్యక్తి మహిళల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని సూచించారు. భర్త భార్యకు సరైన గౌరవం ఇస్తే అతనికి సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నాడు ప్రధాని రాజీవ్ గాంధీ అమలు చేసిన రిజర్వేషన్ల వల్లనే తాను ఎంపిపి అయి తర్వాత కాలంలో ఎమ్మెల్యే, మంత్రిగా ప్రస్థానం కొనసాగిస్తున్నానని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్ట సభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ మహిళా సాధికారతకు నిజమైన అర్థానిన అచరణలో చూపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తన కోరికను మన్నించి తనకు ఘనంగా స్వాగతం పలికేందుకు వెచ్చించాలనుకున్న డబ్బును సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నందుకు గాను ఎలక్ట్రిసిటి వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను మంత్రి కొండా సురేఖ అభినందించారు.






# బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపి వద్దిరాజు కుటుంబం

పోచమ్మ మైదాన్, మార్చి 02, ప్రభాతవార్త
బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆశీస్సులతో ఇటీవల రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఎంపి రవిచంద్ర -విజయలక్ష్మి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్ నందినగర్‌లోని కేసిఆర్ నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి నూతన వస్త్రాలతో పాటు తాజాపండ్లతో కూడి బుట్టను బహుకరించి తనను రాజ్యసభకు తిరిగి పంపించడం (నామినేట్) పట్ల హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌ను ఎంపి వద్దిరాజు రవిచంద్రతో పాటు వారి కూతురు అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని, సందీప్, తనయుడు వద్దిరాజు నాగరాజు మనవళ్లు కూడా కలిసి ధన్యవాదాలు తెలిపారు.








# మేజర్ పంచాయతీలకు అర్హులైన పంచాయతీ కార్యదర్శులను నియమించాలి

**బిఎస్‌పి జిల్లా నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న**

ములుగు, మార్చి 2, ప్రభాతవార్త :



మేజర్ గ్రామ పంచాయతీలకు అర్హులైన గ్రామ పంచాయతీ కార్యదర్శులను నియమించాలని బహుజన సమాజ్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) కు విజ్ఞప్తి చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి పంచాయతీ రాజ్‌శాఖ లో పనిచేసిన ఉన్నత స్థాయి అధికారి తన ఇష్టానుసారం మేజర్ గ్రామపంచాయతీ లకు తనకు అనుకూలంగా వ్యవహరించిన వారిని పంచాయతీ కార్యదర్శులుగా నియ మించడం జరిగిందని తెలిపారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులను నూతనంగా ఏర్పడిన గ్రామాలకు కేటాయించిన జూనియర్ లను మేజర్ గ్రామపంచాయతీలకు కేటాయించారని అన్నారు. దీని వలను పాలక వర్గానికి సరైన సలహాలు సూచనలు ఇవ్వక గ్రామాలలో అభివృద్ధి కుంటు పడుతుందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టిపెట్టిట పంచాయతీ రాజ్ శాఖ నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యదర్శులను గ్రేడుల ప్రకారం నియామకాలు చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేయాలని భూక్య జంపన్న కోరారు.

# ఆటో నగర్‌లో విద్యుత్ షాక్‌తో ఇద్దరికి గాయాలు

**ఒకరి పరిస్థితి విషమం**

పోచమ్మ మైదాన్, మార్చి 02, ప్రభాతవార్త






వరంగల్ నగరం 23వ డివిజన్ ఆటో నగర్‌లోని కాకతీయ వాటర్ సర్వీసింగ్ సెంటర్ (అలియాస్ యాకూబ్ బైక్ సర్వీసింగ్)లో శనివారం ఉదయం 14 టైర్లు గల టిప్పర్ లారీ సర్వీసింగ్‌కు వచ్చింది. అందులో కార్మికులు పని చేస్తుండగా వరంగల్ కరీమాబాద్‌కు చెందిన నేతగాని శేఖర్, మరొకరు బీహార్‌కు చెందిన బీరేందర్ ఇరువురు టిప్పర్ లారీ సర్వీసింగ్ నిమిత్తం గ్రీసింగ్ చేస్తుండగా ఆఆ టిప్పర్ లారీ డ్రైవర్ ఇంజన్ ఆన్‌లో పెట్టి ఉండడంతో అలాగే వెనుక బాడీ లిఫ్ట కావడంతో ప్రమాదవశాత్తు పైన ఉన్న 11 కెవి హైటెన్షన్ వైర్లు టిప్పర్ లారీ బాడీకి తగడంతో శేఖర్, బీరేందర్ ఇరువురికి షాక్ తగిలి తీవ్ర గాయాలు కావడంతో శేఖర్ అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. అతనికి 60 శాతం శరీరం కాలి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో వెంటనే హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మట్టేవాడ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. లారీని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని మట్టెవాడ ఇన్స్పెక్టర్ టి.గోపి తెలిపారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మహిళా వారోత్సవాల్లో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అఫ్రిన్

**ఏటూర్‌నాగారం, మార్చి 2, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మానసపల్లి -2 అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల వేడుకలను స్థానిక నాలుగు అందన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్ వైజర్ అఫ్రిన్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలు అనేక అవమానాలకు గురవుతూ వారిజీవితాలు అర్ధంతరంగా ముగుస్తున్నాయన్నారు. స్త్రీ లేక పోతే సృష్టే లేదని, సమాజంలో మనుగడ లేదని ఆమె అన్నారు. విద్య, వైద్య, అనేక రంగాల్లో మహిళలు పురుషులకు ధీటుగా రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరోజ, భవానీ, వసంత, లలిత కుమారి, విద్యార్థిణులు, అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు



# తెలంగాణలో మానవ హక్కుల పరిరక్షణకు సీఎం రేవంత్ కృషి

### ఊపచట్టం రద్దుకు సీఎం సానుకూల స్పందన.. డాక్టర్ ప్రొఫెసర్ హరగోపాల్



**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:**
తెలంగాణలో రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మానవ హక్కుల పరిరక్షణతో పాటు పౌరహక్కులను కాపాడుటకు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేస్తున్నానని ఇది హర్షనీయమని డాక్టర్ ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శనివారం హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్లో ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ పీపుల్స్ ఫ్రెంట్ రాష్ట్ర కో కన్వీనర్ రవిచంద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పీపుల్స్ ఫ్రెంట్ జాక్ నేతలు, మేధావులు, ప్రొఫెసర్ కోదండ రామ్ నేతృత్వంలో ప్రజాపాలనలో కలిశామని హరగోపాల్ తెలిపారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో మాజీ సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలన కొనసాగించారని పౌర హక్కులను కాలరాశారని సహజవనరులను విధ్వంసం చేయడమే కాకుండా నిజాం నిరంకుశ పాలనను తలదాన్నేలా కుటుంబ పాలనను కొనసాగించాడని గత ప్రభుత్వ విధానాలను ఈ సందర్భంగా హరగోపాల్ ఎండగట్టారు. ప్రజాస్వామ్యన్ని అపహాశ్యం చేస్తూ కమిషన్లలకు కకృతి పడి నాణ్యత లోపంతో ఆంధ్ర కాంట్రాక్టర్లచే ప్రాజెక్టులు నిర్మించారని కాళేశ్వరం ప్రాజెక్టు కుంగి పోవడం ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. తెలంగాణలో కావులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు, జర్నలిస్టులు, సంబంద వర్గాలు కొట్లాడడంతో పాటు 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో ప్రజాస్వామ్య బద్దంగా మాట్లాడే హక్కును ప్రజలు కోల్పోయారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 250 మందిపై ఊపచట్టం ఉపయోగించి ఇబ్బందులకు గురిచేశారని తెలంగాణలోని 15 కుటుంబాలు ఇప్పటికీ జైల్లో మగ్గుతున్నారని ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అన్ని విన్న సీఎంరేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని హరగోపాల్ తెలిపారు. కో కన్వీనర్ రవిచంద్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో మాజీ సీఎం కేసీఆర్ విద్యను, వైద్యాన్ని పట్టించుకోలేదని రైతులను కూడా పట్టించుకోలేదని ప్రైవేట్ వ్యక్తులకు విశ్వవిద్యాలయాలను కట్టబెట్టి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ విద్య, వైద్యా రంగాలతో పాటు వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని ప్రత్యేక కమిషన్ల ఏర్పాటు చేసి ప్రణాళిక బద్దంగా ఆయా రంగాలను అభివృద్ధి చేయాలని తాము సీఎం రేవంత్‌రెడ్డికి సూచించగా త్వరలో రైతు, విద్య కమిషన్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ అధినంలో ఉన్న ఎన్ఐఏ సంస్థ దాడులను తెలంగాణలో ఆపాలని తాము సీఎంను కోరినట్లు ఆయన తెలిపారు.

# వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్న ఆర్డీవో

**చిల్పూర్, మార్చి2 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామిని వారకళ్యాణం సందర్భంగా నూతన ఆర్డీవో బీఎస్.వెంకన్న దర్శించుకుని స్వామివారి ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం అక్కడి నుంచి ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సరస్వతి, డీటీ విమల, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలి

**కొత్తగూడెం, మార్చి 2 – ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టును ఏర్పాటు చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. దమ్మపేటలో జూనియర్ సివిల్ జుడీషియల్ కోర్టు ప్రారంభోత్సవానికి వెళ్తున్న క్రమంలో సింగరేణి బంగ్లోస్ గెస్ట్ హౌస్‌లో స్టే అయిన హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, ఖాజా శరత్, ఐవీ వేణుగోపాల్‌లను శనివారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సన్మానించారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలని, పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్నారని, వారి న్యాయపరమైన సమస్యల కోసం వరంగల్ వెళ్లాల్సి వస్తుందని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని కొత్తగూడెం కేంద్రంగా లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. తన ప్రతిపాదనకు జడ్జిలు సానకులంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి



సాబీర్‌పాషా, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

# పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి: డీఈవో

**పాల్వంచ అర్బన్, మార్చి 2 – ప్రభాతవార్త:**
ఈనెల 18వ తేదీన నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ ఆదేశించారు. పాల్వంచ మండలంలోని జగన్నాథపురం ఉన్నత పాఠశాలలో ఆయన శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. వెనుకబడిన విద్యార్థుళ పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేస్తున్న బోధన ప్రక్రియలను పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులకు చిలుకూరి వెంకటేశ్వరస్వామి ఆశీర్వచనాలతో దాతలు అందజేస్తున్న పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, సెక్టోరియల్ అధికారి సైదులు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రొఫెసర్ పూర్ణచందర్‌రావులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# సీఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు




**ఏటూర్‌నాగారం, మార్చి 2, ప్రభాతవార్త:**
సీఆప్‌పిఎఫ్ బెటాలియన్ బి/39 ఆధ్వర్యంలో సివిక్ యాక్సన్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో ఏటూర్‌నాగారం, రామన్నగూడెం, రొయ్యూరు, చింతలమోరి, రాయబంధం, కస్తూర్బా పాఠశాల బాలికల జట్టు, ఎస్ఎస్ స్పోర్ట్స్ టీమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన క్రీడల్లో రొయ్యూరు జట్టు 10వ స్థానంలో నిలిచింది. విజేతలకు ఏటూర్‌నాగారం ఎఎస్పీ సంకీర్త్, సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బృశాలి హోబ్లే ల చేతుల మీదుగా ట్రోఫి అందజేశారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న జట్లుకు వాలీ బాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు, ఎ స్ఐ కృష్ణ ప్రసాద్, సిఆర్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఆధ్వర్యంలో శ్రీపాదరావుకు ఘన నివాళా



**ఏటూర్‌నాగారం, మార్చి 2, ప్రభాతవార్త:**
స్థానిక ఐటిడిఏ సమావేశ మందిరంలో మాజీ శాసన సభ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి డిడి పోచం, అడ్మినేస్ట్రేటివ్ ఆఫీసర్ టివి. దామోదరస్వామి, ఎస్వో రాజ్ కుమార్ వివిధ శాఖల అధికారులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబ సబ్యులను పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, మార్చి2 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన దాస నర్సయ్య తల్లి సూర్యమ్మ మరణించిన విషయం తెలుసుకుని శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, సర్పంచ్‌గోపాల్ దాస్ మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు ఏల సోమసుందర్, అనంతోజు కృష్ణమూర్తి తాటిపెల్లి మహేష్, బుక్కరాములు, పద్మయ్య, నర్సింహా, వెంకన్న పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### - వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి, మార్చి2 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం జరిగిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రు నాయక్, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ బాధ్యులు పెద్దఎత్తున నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే మండలకేంద్రంలో ఘనంగా బోగ్‌బండోరా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గిరిజన సామాజిక వర్గం అభివృద్ధిలో సంత్ సేవాలాల్ మహారాజ్ పాత్ర చాలా కీలకమని, తన ఆధ్యాత్మిక శక్తితో పేరీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతి వీరుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. బంజారా ప్రజలు విద్య, వైద్య, ఆధ్యాత్మిక వైజ్ఞానిక రంగంలో ముందుకు సాగాలని సూచి ంచారు. గత ప్రభుత్వంలో గిరిజ నులకు అన్యాయం జరిగిందని, మా ప్రభుత్వంలో ప్రత్యేక శ్రద్ధచూపి వారి ఎదు గుదలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అనంతరం ఉత్సవాల్లో పాలొనగన్న అతిథులకు మెమోంటోలు అందచేశారు. కార్యక్రమంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, టీపీసీసీ మాజీ కార్యవర్గ సభ్యుడు గంగు కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మగాని నాగన్నగౌడ్ పాల్గొన్నారు.

# మెలుకువలు పాటిస్తే మొక్కజొన్నలో మేలైన ఫలితాలు

### - జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష



నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

ప్రణాళిక బద్ధంగా మెలుకువలను పాటించి మొక్కజొన్న సాగు చేస్తే మేలైన ఫలితాలను పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష తెలిపారు. శనివారం నర్సంపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అధిక ఉష్ణోగ్రతలు, భూమిలో ఎక్కువ తేమ, మొక్కజొన్నలో పాము పొడ తెగులు ఆశించుటకు అనుకూలమని దీని నివారణకు తెగులు ఆశించకుండా క్రింది భాగంలోని ఒకటి, లేదా రెండు ఆకులు తీసివేయాలన్నారు. 1 మి.లీ. ప్రొపికనజోల్ లేదా హెక్సా కోనాజోల్, 2మి.లీ, వాలిడామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. దీని నివారణకు 2 శాతం డీఏపీ మందును లీటరు నీటిని కలిపి 5 రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న పంటలో అక్కడక్కడ కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ స్పైనటోరం మందును లీటరు నీటిలో కలిసి ఆకుల సుడలలోపల తడిచేలా పిచికారి చేయాలన్నారు. మొకాలు ఎత్తు దశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం, 9 కిలోల ఇసుకను చూడాలలో వేసి కత్తెర పురుగును నివారించుకోవాలన్నారు. విషపు ఎరను తయారు చేసుకొని సుడిలో వేసుకోవాలన్నారు. అంటే ఎకరానికి పది కిలోల తౌడు, రెండు కిలోల బెల్లం తీసుకొని బెల్లమును 2-3 లీటర్ల నీటిలో కరిగించి తరువాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు పులియనిచ్చి వేసే ఆరగంట ముందు ఈ మిశ్రమానికి వంద గ్రామాల తయాడికార్బ్(లార్విన్) కలిపి మొక్క సుడిలో వేస్తే సమర్ధవంతంగా కత్తెరపురుగును అరికట్ట వచ్చున్నారు. మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగు కనిపిస్తే నివారణకు కార్బోఫ్యూరాన్ త్రీజీ గులికలను ఎకరాకు మూడు కిలోలు మొగిలో పడేవిధంగా వేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో స్టాక్ రాట్ (మైజాస్టాక్ రాట్) గమనిస్తే దీని నివారణకు బ్లీచింగ్ ఫోడర్ 800 గ్రాములు ఎకరాకు మొక్కలపై పడే విధంగా(ఫోలియార్ అప్లికేషన్) చేసుకోవాలి అలాగే నాలుగు కిలోల బ్లీచింగ్ ఫోడర్ నెలలే వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు టి.శ్రీనివాసరావు, కన్సల్‌టెంట్ జాతీయ ఆహర భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి పి.సారంగం, ఏవో టెక్నికల్ సీహెచ్ కృష్ణారెడ్డి, కృష్ణకుమార్, అశోక్ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

జనగామ టౌన్, మార్చి2 ప్రభాతవార్త :

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగు తున్నాయని డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, శనివారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4077మంది విద్యా ర్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3126 ఉండగా 3060మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 66మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1061మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1017మంది విద్యార్థులు హాజరు కాగా, 44మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4187మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4077మంది విద్యా ర్థులు హాజరు కాగా, 110మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 97.37శాతం మంది హాజరైనట్లు తెలిపారు. శనివారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ జనగామలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ముస్లిం మైనార్టీ స్కూల్ జనగామ, నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు జఫర్‌గడ్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ, పాల కుర్తిలోని టీఎస్ డబ్ల్యుఆర్‌జేసీ కళాశాలలను, సందర్శించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి నట్లు తెలిపారు. కాగా, జఫర్గడ్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇద్దరు మాల్‌ప్రాక్టిస్ కింద బుక్ అయినట్లు తెలిపారు.

# నూతన జీపీ భవన నిర్మాణంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

దేవరుప్పుల, మార్చి2 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని రాంచంద్రాపురం, చౌడూరు, రాంబోజీ గూడెం గ్రామాలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నుంచి విడుదలైన నిధులు ఒక్కో గ్రామపంచాయతీకి రూ.20లక్షల చొప్పున నిర్మించనున్న కొత్త జీపీ భవనానికి శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈసందర్భంగా దేశానికి పల్లెలే పట్టుకొమ్మలన్న మహాత్ముడి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తున్నట్లు తెలిపారు. సీఎం గ్రామాలకు పెద్దపీట వేస్తున్నారని, అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ ముందు కెళ్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు నల్లశ్రీరాములు, ఎస్టీసెల్ అధ్య క్షులు భూక్య సజ్జన్‌నాయక్, పార్టీ అధ్యక్షులు కెత్వాల నర్సయ్య, భాస్కర్, మండల సీనియర్‌నాయకులు ఓడపల్లిరవి, తోటకూరి పాండుకృష్ణ, మాసం పల్లి మహేందర్, దావెర అనిల్, ఉమేష్, ప్రకాష్, నిఖిల్ పాల్గొన్నారు.



# పల్స్‌పోలియోకు ఏర్పాట్లు పూర్తి

గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేసే దిశగా వైద్యాధికారులు, సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసారు. మండలంలో మొత్తం 39 గ్రామపంచాయతీలు ఉండగా రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ రెండు పిహెచ్‌సిల పరిధిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 42 బృందాలను ఏర్పాటు చేసారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలో 3541 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉండగా గూడూరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన 29 కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కేంద్రాలకు తోడు ఒక మొబైల్ టీం, ఒక ట్రాన్సిట్ టీం కూడా పోలియో చుక్కలు వేసే ప్రక్రియ చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా తీగలవేణి పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో 1198 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉండగా ఇందుకొరకు 11 కేంద్రాలు ఏర్పాటు చేసారు. పోలియో చుక్కలు వేసే కార్యక్రమం మూడు రోజుల పాటు కొనసాగుతుందని, ఈనెల 3న నిర్దేశించిన కేంద్రాల్లో, ఆ తర్వాత రెండు రోజులు ఇంటింటికి వెళ్లి మిగిలిపోయిన వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఇందు కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఈ రెండు పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబులు తెలిపారు. పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు మండలవాసులు సహకరించాలని కోరారు.

## నాలుగు ఉద్యోగాలకు
# అర్హత సాధించిన సరిత

### నౌషాతండా లో నిరుపేద యువతీ రికార్డు
### బానోతు సరితను అభినందించిన గ్రామస్థులు

ములుగు, మార్చి 2, ప్రభాతవార్త :



ములుగు జిల్లా ములుగు మండలంలోని నౌషాతండా గ్రామం నిరుపేద కుటంబానికి చెందిన బానోతు సరిత ఇకే సారి నాలుగు ఉద్యోగాలకు అర్హత సాధించి రికార్డు సృష్టించింది. పేదరికాన్ని ఆర్ధిక ఇబ్బందులను అధి గమించి కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ రెసిడెన్షియల్ ఉద్యోగ పరిక్షలో డిఎల్, పిజిటి, జెఎల్, టిజిటి ఉద్యోగాలకు అర్హత సాధించి చివరికి డిగ్రీ కళాశాల లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగాన్ని ఎంపిక చేసుకుని విధుల్లో చేరారు. ఆమె ఎంపిక పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన సరిత ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శవంతురాలుగా నిలిచారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనికీ చేసిన అదనపు కలెక్టర్

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర జూనియర్ కలశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. శనివారం ఇంగ్లీష్ పేపర్-2 జరుగగా సెంటర్‌లో 168మంది విద్యార్తులకు గాను 165మంది విద్యార్తులు పరీక్షకు హజరైనట్లు సెంటర్ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ బాలకృష్ణ, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, ఏఎస్ఐ శివకుమార్ కలశాలను సందర్శించారు. పరీక్షలు ప్రశాంత వాతావారణంలో జరిగినట్లు తెలిపారు.

## అర్ధశాస్త్ర విభాగంలో మహ్మద్
# నదీమ్ అర్షద్ డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :

కేయూ అర్థశాస్త్ర విభాగంలో మహ్మద్ నదీమ్ అర్షద్‌కు యూనివర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహా చారి డాక్టరేట్ ప్రక టించారు. డాక్టర్ నదీమ్ అర్షద్ "ప్రాబ్లమ్స్ అండ్ ప్రాస్పెట్స్ ఆఫ్ కాటన్ మార్కెటింగ్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ స్టడీ" అనే అంశంపై ఆచార్య సురేష్‌లాల్ పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథాన్ని పూర్తి చేశారు. డాక్టర్ నదీమ్ అర్షద్‌కు పలువురు అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.



# ప్రతీ ఒక్క హక్కు అందరికి చెందాలి

## డీసీసీ రవీందర్



**ప్రభాతవార్త, వరంగల్ :** రాజ్యాంగంలో పొందు పరిచిన విధంగా ప్రతి ఒక్క హక్కు అందరికీ చెందాలని డీసీసీ రవీందర్ తెలిపారు. వరంగల్ న్యాయ సేవాధికార సంస్థ, స్వాతి మహిళ సంఘం (తారస్) సంయుక్తంగా శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి అడ్వకసి మీటింగ్‌లో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డీసీసీ రవీందర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలకు సంబంధించిన హక్కులు వారికి సంబంధించిన అన్ని సామాజిక భద్రతల గురించి, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో వానికి సకాలంలో అందించే విధంగా న్యాయ సేవాధికారి సంస్థ అందు బాటులో ఉంటుందన్నారు. మహిళల ఆరోగ్యపరమైన అన్ని సౌకర్యాలను సకాలంలో అందిస్తామని న్యాయవాది డాక్టర్ గోపికా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు - చట్టాలు, మహిళల ఆరోగ్య సమస్యలు, మానవ అక్రమ రవాణ, హెచ్ఐవీపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఏపీసీఓడీపీఎం స్వప్న మాధురి, పోలీస్, డీఆర్‌డీఏ, భరోసా, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ, సఖి తదితరుల శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టులోని మహిళా సిబ్బందికి ఆటల పోటీలను వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి ప్రారంభించారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహార అలవాట్లపై అవగాహన కలిగి ఉండాలి

కలెక్టరేట్(మట్టేవాడ), మార్చి 2 ప్రభాతవార్త :



మధుమేహ వ్యాధి ఉన్నవారు తినే ఆహారం విషయం, మధుమేహ సంబంధిత విషయాలపట్ల అవగాహన కలిగి ఉండాలని, దనికొరకు ప్రతీ నెల మొదటి ఆదివారం రోజు కేర్ దయాబెటీస్ సెంటర్‌లో డయాబెటిస్ ఎగ్జిబిషన్ అండ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు. మధుమేహం ఉన్నవారు కొన్ని జాగ్రత్తలతో సామాన్య జీవితాన్ని గడప వచ్చునని అన్నారు. మధుమేహం వ్యాధి ఉన్న వారికి ఆహారపు అలవాట్లపై అవగాహన అనేది చికిత్సలో భాగమని తెలిపారు. మధుమేహంపై అవగాహన కలిపించాలనే ఉద్దేశంతో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో డయాబెటిస్ ఉన్నవారికి డైటిషన్ ద్వారా అవగాహన, డెమో నిర్వహించడంతోపాటు ఫిజియోథెరఫిస్ట్ తో వ్యాయామం గురించి వివరించడం జరుగు తుందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనే ప్రజలకు దయాబెటీస్ సంబంధిత పరీక్షలపై 20శాతం డిస్కౌంట్‌తో పాటు ఉచితంగా కిడ్నీ పరీక్షలు, షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## కేయూ బయోకెమిస్ట్రీ విభాగపు అధిపతికి సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :



కేయూలోని బయో కెమిస్ట్రీ విభాగపు అధిపతి డాక్టర్ కె.మధుకర్‌రావుకు శనివారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి అభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు పదవులు ఇస్తున్న యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొ.తాటికొండ రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ. ప్రసాద్, నాయకులు డా.చిర్ర రాజు, డా.సదాశివ, డా.చీకటి శ్రీనివాస్, డా.మామిడి లింగయ్య, డా.చింతం ప్రవీణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

### -అడీషనల్ కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి వైద్యఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని అడీషనల్ కలెక్టర్ రాధికా గుప్తా, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధాశుక్లాలు అన్నారు. శనివారం జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా బ్యానర్లు, పోస్టర్లును వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు బాలల అందరికి పల్స్‌పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలని వైద్యఆరోగ్య సిబ్బందికి సూచించడంతో పాటు తల్లిదండ్రులు విధిగా ప్రభుత్వం నిర్దేశాలను అనుసరించి తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.బి.సాంబశివరావు, జిల్లా ఇంచార్జి ఇమ్మునైజేషన్ అధికారి డా.వాణి, జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ అనిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పీజీ పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :



కేయూ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు యూనివర్శిటీ కళాశాలలో చదువుతున్న 2023-24విద్యా సంవత్స రానికి గాను పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమైన పరీక్షలను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సెంటర్‌లో కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.నరసింహాచారి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి, వైస్‌ప్రిన్సిపల్ డా.పుల్లరమేష్, డాక్టర్‌రాజు పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

## మహాశివరాత్రి ఆతర బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:

శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ నెల 7వ తేది నుండి 11వ తేది వరకు వెయి స్థంబాల గుడిలో జరిగే రుద్రేశ్వరస్వామిమహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా రుద్రేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హన్మకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎస్.కుమార్‌యాదవ్, మాడిశెట్టి రాజ్‌వకుమార్, మాడిశెట్టి సతీష్, హన్మకొండ సిఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

## రోజురోజుకు పెరుగుతున్న ఎండలు

### పిల్లలు,వృద్దుల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి..

నడికూడ,ప్రభాతవార్త:

ఇప్పటి నుండే ఎండలు ముదురుతున్నాయి.పగటి పూట ఉష్ణోగ్రతలు పెరు గుతూ రాత్రి సమాయాల్లో వాతా వరణం కొంత చల్ల దనంగా మారుతున్నా గతంలో కంటే కూడా రాత్రి సమ యాల్లో ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కపోతలు మొదలవుతున్నాయి.ఇప్పటి నుండే ఇండ్లల్లో కూలర్లు వాడాల్సిన అవసరం ఏర్పడుతుంది.మార్చి నెల మొదట్లోనే ఈ తీరుగా ఎండలు దంచి కొడుతుంటే రానున్న ఎప్రిల్,మే నెలల్లో ఏ విదంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ సంవత్సరం కొంత ముందుగానే ఎండలు స్టార్ట్ అవడంతో ముందు మందు ఇంకా ఎండలు ముదిరే అవకాశాలు ఎక్కువగా కనపడుతున్నాయి.రోజురోజుకు ఎండ తీవ్రత పెరుతున్నందున తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటోంది.తగిన జాగ్రత్తలు తీసుకో కపోతే అనేక ఆనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.ముఖ్యంగా డీహైడ్రేషన్‌కు గురి కాకుండా శరీరంలో నీటి శాతం తగ్గకుండా వాటర్ ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి.ఉక్కపోతలో ఉండకుండా చల్లటి వాతావరణంలో ఉండే విదంగా చూసుకోవాలి.లేకపోతే అస్వస్తతకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా పిల్లలు,వృద్దులు ఎండ వేడిమికి తట్టుకోలేరు కాబట్టి వారి విషయంలో శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటోంది.లేకపోతే వారు త్వరగా డీ హైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.త్వరగా పనులను ముగించుకొని మద్యాహ్న సమయం వరకే ఇండ్లలోకి చేరే విదంగా పనులు ముగించుకోవాలి.అంతే కాకుండా రోడ్డు ప్రయాణాలు చేసేవారు కూడా ఇంటి నుండి బయలుదేరేటపుడే తలకి కర్చీఫ్,కూలింగ్ గ్లాసెస్,క్యాప్ లాంటివి వెంట తీసుకెళ్లాలి,తప్పనిసరి అయితేనే ప్రయాణాలు చేయడం బెటర్.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్

### కాంగ్రెస్ నాయకుడు వెంకటరమణ

కాజీపేట, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నర్మెట్ట వెంకటరమణ గౌడ్ అన్నారు. కాజీపేట మండలం కడిపికొండలో శనివారం నిర్వహించిన కరెంట్ జీరో బిల్లుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కాంగ్రెస్ ప్రయాణం చేస్తుందని తెలిపారు. కరెంట్ జీరో బిల్లులను చూసి పేద ప్రజల కళ్లలో ఆనందం వల్లి వెరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్ట సదానందంగౌడ్, నర్మెట్ట సుధాకర్‌గౌడ్, బత్తిని విజిగిరి గౌడ్, వినియోగదారుడు సతీష్, తదితరులు పాల్గొన్నారు.


## హన్మకొండ అడీషనల్ కలెక్టర్‌గా ఎ.వెంకట్‌రెడ్డి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హనుమ కొండ అడీషనల్ కలెక్టర్(రెవిన్యూ)గా ఎ.వెంకట్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యపేట నుంచి బదిలీపై హనుమకొండ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అడీషనల్ కలెక్టర్‌గా పనిచేసిన మహేందర్‌జీ బదిలీపై ములుగు జిల్లాకు వెళ్లారు. అడీషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకట్‌రెడ్డిని రెవిన్యూ, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనగామ వార్త



## దుర్వినియోగం చేసిన నిధులను రికవరీ చేయాలని మహాజన సభ తీర్మానం



**రఘునాథపల్లి, మార్చి2 ప్రభాతవార్త :**
కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో దుర్వినియోగానికి గురైన నిధులను రికవరీ చేయాలని మహాజన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మండలంలోని కంచనపల్లి పీఏసీఎస్ ఆవరణలో శనివారం జరిగిన మహాజన సబకు సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సభకు హాజరైన సొసైటీ సభ్యులు దుర్వినియోగానికి గురైన పాక్స్ డబ్బులను రికవరి చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్‌చేశారు. మహాజనసభలో సొసైటీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలలో అవకతవకలపై జరిగిన విచారణలో సెక్షన్ 51ప్రకారం నివేదికను సమర్పించారు. దుర్వినియోగానికి గురైన డబ్బులను రికవరీ చేయడంతోపాటు ఆర్థిక లావాదేవీలలో అవకతకవలకు పాల్పడిన డైరెక్టర్లు, అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, సొసైటీ మాజీ ఉద్యోగి పున్నంరావుకు చెల్లించాల్సిన జీత భత్యాలను ఇవ్వాలని, సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే రేషన్‌షాపుకు సంబంధించిన ఆడిటర్స్‌పై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని, సస్పెన్షన్‌కు గురైన సీఈవో వంగ శ్రీనివాస్, మార్ఫెడ్కు చెల్లించిన రూ.13లక్షల 35వేల డబ్బులతో తెచ్చిన ఎరువులను విక్రయించి అట్టి డబ్బులను పీఏసీఎస్‌లో జమచేయకుండా సొంతంగా వాడుకున్నాడని అట్టి డబ్బులను పీఏసీఎస్‌లో జమ చేయకుండా సొంతంగా వాడుకున్నాడని, ఆ డబ్బులను అతని నుంచి వెంటనే రికవరీ చేయాలని మహాజనసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ సొసైటీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఈవో ప్రశాంత్, పాక్స్ డైరెక్టర్లు అయితా జయరాములు, జిట్టె వీరస్వామి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రవి, భాస్కర్, జయధర్మ, సౌందర్య, సభ్యులు రాపోలు రాంమ్మూర్తి, కొంరెల్లి, భాస్కర్‌రెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మాజీస్పీకర్ దివంగత శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం అధికారికంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివంగత మాజీ స్పీకర్ ప్రజాసంక్షేమ కార్యక్రమాలు ఆయన చేసిన కృషి గురించి తెలిపారు. జిల్లా అధికారులు వినోద్‌కుమార్, రోజారాణి, ఏవో రవీందర్ శ్రీపాదరావు గురించి మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఆయన పేరుపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో కొమురయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, జీఎం ఇండస్ట్రీ రమేష్, బీసీ ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్స్ రవీందర్,విక్రమ్, డీఎస్ఓ రోజారాణి, డీడబ్ల్యుఓ జయంతి, జిల్లా అధికారులు వివిధ డిపార్ట్మెంట్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా బుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం



**చిల్పూర్, మార్చి2 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా వేంకటేశ్వరస్వామి వారకళ్యాణంగా నిర్వహించారు. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు గాను భక్తులు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. అనంతరం వరంగల్ జిల్లా వాస్తవ్యులు ఎక్కలదేవి లావణ-నాగభూషణ్, నితిన్‌మోహర్, ఫణీంద్ర లు కళ్యాణానికి హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, రమేష్, వీరన్న, విశాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన మండల నాయకులు

**చిల్పూర్, మార్చి2 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ముత్యం రాజేందర్‌ను పలువురు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా శనివారం శ్రీపతిపల్లి మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్, చిల్పూర్ మండల బీఆర్ఎస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రపు వెంకటేశ్వర్లు, బింగి మధు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.



## స్వయం పరిపాలన దినోత్సవం



**బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :**
మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయదినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా జశ్వంత్, ఎంఈవోగా సాయికుమార్, ప్రధానోపాధ్యాయులుగా శ్రీవాణి, ఉపాధ్యాయులుగా యశ్వంత్‌రెడ్డి పార్థు కుమారన, దుర్గాప్రసాద్, రాజు, ఇత్విక, శ్రావణి వ్యవహరించారు. పాఠశాల హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుల్లో భయాన్ని తొలగించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించామని అన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గొట్టె కనకయ్య, రఘుమూర్తి, ప్రవీణ్, పద్మ పాల్గొన్నారు.

## హామీల అమలే కాంగ్రెస్ లక్ష్యం



**బచ్చన్నపేట, మార్చి2 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో హామీల అమలే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని బచ్చన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి అన్నారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గ్యాస్ సబ్సిడి పొందిన అందె సతీష్‌గౌడ్ ఇంటికి మండల కాంగ్రెస్ నాయకులు వెళ్లి వివరించారు. అనంతరం గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ పులిగిల్ల పూర్ణచందర్ సబ్సిడి వివరాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్‌నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడం లక్ష్యంగా ఉచిత బస్సుసౌకర్యం, ఆరోగ్యశ్రీ, ఇంటికరెంటు బిల్లు, సబ్సిడీకి గ్యాస్ అందచేయడం లాంటి పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికభారాన్ని తగ్గించిందన్నారు. రానున్న ఎన్నికలలో భారీ మెజార్టీతో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు.

కార్యక్రమంలో పార్టీ సీనియర్‌నాయకులు నల్లగోని బాలకిషన్, ఓబీసీ జిల్లా వైస్‌చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, లక్కర్సు వెంకన్న, కిష్టయ్య, కర్రె నరేష్,గోలి బుచ్చిరాజు, దాచెపల్లి రాజయ్య, ఎద్దు హరీష్, లక్కిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సందెల రాములు, అట్ల నర్సిరెడ్డి, సిహెచ్.సుధాకర్, గంగరబోయిన మహేందర్, హరినాథ్, ఎల్లారెడ్డి, మల్లయ్య, బాబు, యాదగిరి, బాలమణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా బాషపాక కుమార్



**రఘునాథపల్లి, మార్చి2 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామానికి చెందిన బాషపాక కుమార్‌ను కాంగ్రెస్‌పార్టీ మండల అధికార ప్రతినిధిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర నియమించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధికార ప్రతినిధిగా నియమించినందుకు గాను నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిరకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు లింగాల జగదీష్‌రెడ్డి, లింగాల సుభాష్‌రెడ్డి, మంద రమేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గాదె రమేష్, కోళ్ల రవిగౌడ్, కావటి భాస్కర్‌యాదవ్, గుగులోతు కొంరెల్లినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**జనగామ రూరల్, మార్చి2 ప్రభాతవార్త :**
కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా హుండీలో అంబేద్కర్ చిత్రంపెట్టి నోటును తయారుచేసి వేసినట్లు కరెన్సీపై ఫోటో సాధనసమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పర్శరాములు తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో పర్శరాములు పాల్గొని మాట్లాడుతూ మేడారం జాతర సందర్భంగా సాధన సమితి జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు, ప్రజాప్రతినిధులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్‌బీఐకి జ్ఞానోదయం ప్రసాదించి ముద్రించుటకు కృషిచేయాలని ఆ వనదేవతలను వేడుకున్నట్లు తెలిపారు. మేడారం హుండీలో అంబేద్కర్ ముఖచిత్రం పెట్టి రూ.100 నోటును తయారుచేయడం జరిగిందని, ఈసందర్భంగా రూ.10వేలు హుండీలో వేయడం జరిగిందని తెలిపారు. గత ఐదేళ్లుగా ఈ అంశంపై పల్లెనుంచి ఢిల్లీ వరకు పాదయాత్ర, ప్రజాచైతన్య రథయాత్ర జ్ఞాన యుద్ధ యాత్ర, ప్రజా చైతన్య యాత్ర ఢిల్లీ జంతర్ మంతర్‌లో 16సార్లు ధర్నా నిర్వహించి రాజకీయ పార్టీల అధ్యక్షులను పార్లమెంట్ సభ్యులను ఆహ్వానించగా అమలాపురం ఎంపీ చింత అనురాధ ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతన్న నేపథ్యంలో మేనిఫెస్టో పెడుతామని, ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందించగా హామీ ఇచ్చారని తెలిపారు. ఈనెల 8న ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్లెనుంచి ఢిల్లీ వరకు కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని యూనివర్శిటీల యాత్రను ప్రారంభిస్తున్నమని తెలిపారు. సమావేశంలో సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.



# బాలికల పాఠశాలను సందర్శించిన సెస్ సీనియర్ అబ్జర్వర్



నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

నర్సంపేటలోని జెడ్పి గర్ల్స్ పాఠశాలని సెస్ సీనియర్ అబ్జర్వర్ పరిశోధన అధికారి వేమునూరి మల్లారెడ్డి, ఎంఈఓ రత్నమాలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నాలుగు మండలాల విద్యాభివృద్ధి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు అలాగే పాఠశాల్లో మౌలిక సదుపాయాలు, బోధన పద్ధతులు మానిటరింగ్ తదితర అంశాలపై వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఉమ్మడిగా నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా అభియాన్, పిఎం పోషణ్ పథకాల అమలు తీరుతెన్నులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందజే స్తున్నామని తెలిపారు. పాఠశాల్లో విద్యార్థులకి ఉన్నత ప్రమాణాలతో విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంతో ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై అభిప్రాయ సేకరణ అలాగే వినూత్న ఆలోచనల ద్వారా విద్యాభివృద్ధికి సలహాలని విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు నుండి తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలపై ఆసక్తి కనపర్చేలే ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడటానికి క్షేత్ర స్థాయిలో నివేదిక కోసం పర్యటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 620 పాఠశాలతో సర్వేతో పాటు సామాజిక తనిఖీ ఉంటుందని ప్రతి సంవత్సరం కూడా జిల్లాకి 20 పాఠశాల చొప్పున తనిఖీ ఉంటాయన్నారు. పాఠశాల వారీగా మన ఊరు మన బడి నివేదికలు కూడా తీసుకుంటున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో పాటు మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల వంట వారు వంట బిల్లుల సమయానుకూలంగా ప్రతి నెల బిల్లులు 10 లోగా క్రెడిట్ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయనని కోరగా, ప్రభుత్వానికి క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలు తెలియజేస్తానని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంఈఓ రత్నమాల, హెచ్ఎం కాంతయ్య, ఎంఆర్‌సి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సెమిస్టర్ పలితాలు విడుదల

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో 2024 నెలలో నిర్వహించిన బీఏ, బీకామ్, బీఎస్సీ (లైఫ్‌సైన్స్), బీఎస్సీ (ఫిజికల్ సైన్స్) మొదటి సెమిస్టర్ ఫలితాలు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. మల్లం నవీన్‌ని కళాశాల అటానమస్ హోదా పొంది పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్. డా. మల్లం నవీన్ ఫలితాల వివరాలు తెలిపారు. బీఎస్సి (పిజికల్ సైన్సెన్)లో 81 శాతం, బీఎస్సీ (లైఫ్‌సైన్స్)లో 79 శాతం, బీఏలో 50 శాతం, బీకామ్‌లో 52 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కళాశాల విద్య కమీషనర్ బుర్ర వెంకటేశం, ఐఏఎస్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్‌సింగ్, జాయింట్ డైరెక్టర్ డా. జీ. యాదగిరి, అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా. పి. బాలభాస్కర్‌తో పాటు కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్‌కు పరామర్శ

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సీనియర్ వార్డు మెంబర్ నర్సంపేట మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య తల్లి వేముల గౌరమ్మను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు తదితర నాయకులు పరామర్శించారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు వేముల సారంగంగౌడ్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకట్, దండెం రతన్‌కుమార్, వేముల బిక్షపతి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కటారి ఉత్తంకుమార్ తదితరులు ఉన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

పట్టణంలోని 18వ వార్డులో ఆర్య సమాజ్ వద్ద గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంటు బిల్లు పథకాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టుబట్టి...మూడు ఉద్యోగాలు సాధించి

**-కాల్ నాయక్ తండ యువకుడి ఘనత**

చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త



ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడు ఉద్యోగాలను ఓ గిరిజన యువకుడు సాధించిన ఘనత మండలంలోని కాల్ నాయక్ తండా గ్రామంలో నెలకొంది. తండాకు చెందిన బాదవతు పిత్లి చందులాల్ దంపతుల కుమారుడు రవిలాలు గత ఆగస్టులో జరిగిన తెలంగాణ గురుకులాల ఉద్యోగ పరీక్షల్లో వివిధ విభాగాలకు హాజరయ్యారు. అట్టి ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. రవిలాలు ముందుగా గురుకుల పిజిటి గురుకుల జూనియర్ లెక్చరర్ టీజీటీ ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికయ్యారు.

**రవిలాల్‌కు సన్మానం...**

కాగా ఒకే దఫా మూడు ఉద్యోగులకు ఎంపికైన రవిలాల్ను శనివారం సన్మానించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి వికాస్ గౌడ్ ఆధ్వర్యంలో యువకుడికి శాలువ కప్పి సన్మానించి అభినందించారు. యువకుడు తండా గిరిజనులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

## నూతన ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంసిపిఐయు

చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చెన్నారావుపేట ఎస్సై గూడా అరుణ్ కుమార్‌ని శనివారం ఎంసిపిఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి, విద్యార్థి సంఘ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, సభ్యులు నాంపల్లి రాజు మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఈ వేసవిలోనే చెక్ డ్యాం నిర్మాణ పనులు పూర్తి చేస్తాం

**-వార్త కథనానికి స్పందన**

చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త




వేసవికాలం పూర్తి కాకముందే చెక్ డ్యామ్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు. మండలంలోని బోజరువు గ్రామ శివారు జగ్గు తండా సమాపంలో పాకాల పట్టివాగుపై కోట్లాది రూపాయలతో చేపట్టిన చెక్ డ్యామ్ అసంపూర్తిగానే ఉండిపోయింది. దీనిపై ఖర్చు చేసింది కోట్లల్లో...ప్రయోజనం శూన్యంలో అంటూ ఇటీవలే వార్త దినపత్రికలో ప్రత్యేకతను వచ్చిన విషయం తెలిసిందే. ఇందుకు నర్సంపేట నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారి వెంకట రామ ప్రసాద్ వెంటనే స్పందించారు. గత ఏడాది వర్షాకాలంలో వరద తాకిడి మూలంగా నిర్మాణ పనులు పూర్తి కాలేదు అన్నారు. ఆ ప్రాంతంలో ప్రస్తుతం వరి పొలాలు ఉన్నాయన్నారు. వరి కోతలు పూర్తికాగానే వర్షాకాలం రాకముందే చెక్ డ్యామ్ నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## 9వ వార్డులో నిరసన కార్యక్రమం

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త



9వ వార్డులో పారిశుధ్య పనుల పట్ల పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా స్పందన లేకపోవడం, వారి నిర్లక్ష్య వైఖరికి, వారి నిర్లక్ష్యపు సమాధానాల పట్ల శనివారం వార్డు కౌన్సిలర్ రాయిడీ కీర్తి దుశ్యంత్ రెడ్డి మరియు 9వ వార్డు ముఖ్య నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టరు. కౌన్సిలర్ కీర్తిరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ,ప్రజల కష్టానికి, ప్రజల పిలుపుకు స్పందించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గొడిశాల గిరినాథ్, వలుస సత్యనారాయణ, చొప్పరి ఓదెలు, లక్క నరేందర్, 9వ వార్డు అధ్యక్షులు మొద్దు వేణు, ఉపాధ్యక్షులు భద్రు, కొలువుల ప్రసాద్, 9వ వార్డు యూత్ ప్రెసిడెంట్ అనిల్ గొడిశాల, పరికి ప్రశాంత్, బోడ క్రాంతి, మార్త సంబరాజు, గణపతి రెడ్డి, అనుముల మధు, కందకట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి:సిఐ రాజగోపాల్

వాహనదారులందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని సిఐ రాజగోపాల్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరు హెల్మెంట్లను ధరించాలని అతి వేగం ప్రమాదకరమని అన్నారు. జరగరాని సంఘటన జరిగినట్లయితే మీ కుటుంబ సభ్యులు రోడ్డున పడుతారని అన్నారు. సీట్ బెల్టులను ధరించి, రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రయాణం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకుండా ఎవరైన ఉంటే వారిపై చర్యలు తీసుకోబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సేవ చేసే గుణం చాలా గొప్పది

**- జయశంకర్ ఫౌండేషన్ సేవలు అద్భుతం**

**- అభినందించిన ఎమ్మెల్యే సత్యనారాయణరావు**



భూపాలపల్లి రూరల్, మార్చి 2 ప్రభాతవార్త: పేదలకు సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గత కొద్ది రోజులుగా భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో పేద ప్రజలకు వివిధ రకాల సేవలందిస్తున్న జయశంకర్ ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, వారి టీమ్‌ను అభినందించి శనివారం సత్కరించారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, ప్రభుత్వ పరంగా తన వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, జాయింట్ సెక్రటరీ కొత్తపల్లి రాజు, యూత్ ఇన్‌చార్జీ కింతకింది రాజు, పుల్ల మహేషన, కంకాల మదన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారి సన్మానం

భూపాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జిల్లా అబ్కారి శాఖ అధికారి వేముల శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది జనవరి 26న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలను అందించినందుకు ఉత్తమ అధికారిగా ప్రకటించి సన్మానించారు. కాగా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుంప రాజు, కోశాధికారి వంగ కుమారస్వామి, మధు, మోతుకూరి శివకృష్ణ, కుసుమ సత్యనారాయణ, తుల శ్రీనివాస్, కుసుమ సుధాకర్‌లు శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

## 6 నుండి సదరం క్యాంపు నిర్వహణ

భూపాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 6 నుండి సదరం క్యాంపు నిర్వహించటం జరుగుతుందని కలెక్టర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంపు రెన్యూవల్, కొత్తగా ధరఖాస్తు చేసుకునే వారు మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 6న సిహెచ్‌సి చిట్యాలలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాలకు చెందిన వారికి శారీరక, వినికిడి, మానసిక, కంటిచూపు వారికి పరీక్షలు నిర్వహిస్తారు. ఈనెల 13న సిహెచ్‌సి మహాదేవ్‌పూర్‌లో కాటారం, మహాదేవ్‌పూర్, మహాముత్తారం, పలిమెల, మల్హర్‌రావు మండలాలకు చెందిన వారికి శారీరక, వినికిడి, మానసిక, కంటిచూపు వారికి పరీక్షలు నిర్వహిస్తారు. అదే విధంగా 20న భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శారీరక, వినికిడి, మానసిక, కంటిచూపు వారికి పరీక్షలు నిర్వహిస్తారని, ఇందు కోసం రేపు ఉదయం 11 గంటల నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

## సింగరేణి ఆధ్వర్యంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు

భూపాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త



భూపాలపల్లి జీఎం కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించారు. దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతిని పురస్కరించుకొని ఇంచార్జీ జీఎం బండి వెంకటయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, సింగరేణి అధికారులు జోతి, అజ్మీర తుకారాం, రాజగోపాల్, శ్రీనివాసకుమార్, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

మహాముత్తారం, మార్చి 2, ప్రభాతవార్త



దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతిని పురస్కరించుకొని మహాముత్తారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వక్కల సదవలి ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి తీపి పంపకాలను చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాల తనిఖీ

భూపాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా అడిషినల్ ఎస్పీ ఏ నరేష్‌కుమార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్‌తో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలను పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరిసరాలను పోలీసులతో పాటు ఇన్విజిలేటర్లు దృష్టిపెట్టాలని, ఎలాంటి కాపీయింగ్‌కు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల వద్దకు ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదని, పరీక్షా నిర్వాహకులు సెల్‌ఫోన్ వినియోగించరాదని, నిభందనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరీక్షా కేంద్రాల సందర్శనలో భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

భూపాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రఘుపతిరెడ్డి అధ్యక్షతన శనివారం జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేసిందని, అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లను వేసవి సెలవుల్లోపు పూర్తి చేయాలని, 317 జీవోపై మంత్రి వర్గ సబ్ కమిటీని ఏర్పాటు చేయటం పట్ల హర్షనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని, మంచి ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్ తిరుపతి, కార్యదర్శిగా కుమారస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం రామయ్య ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ రమేష్, రాంనాయక్, శ్రీధర్, ఎం రాజేందర్, సూర్యకిరణ్, రాణి, టి రమేష్, కన్నయ్య, యుగేందర్, వెంకన్న, సృజన్ ప్రసాద్ పాల్గొన్నారు.




## మహాత్మా జ్యోతిరావు పూలే అర్హత పరీక్ష

భూపాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే 6,7,8 తరగతిలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయటం కోసం ఈనెల 3 ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అర్హత పరీక్ష నిర్వహించటం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్, కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కాలేజీ, శ్రీ చైతన్య మహిళా పీజీ, డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, తేజస్విని గాంధీ కాలేజీలలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు 1070 మంది హాజరు అవుతున్నట్లు, పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పరీక్షల కార్యదర్శి వంటేరు చంద్రశేఖర్, ప్రభుత్వ పరీక్షల సహాయకులు కుసుమ క్రిష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ గౌసుద్దీన్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాద జయంతి

భూపాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలో ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శ్రీపాదరావు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, నాయకులు చల్లూరి మధు, వెంపటి మధుసూదన్, పిప్పాల రాజేందర్, బట్టు కర్ణాకర్, దాట్ల శ్రీనివాస్, అజ్మీర జంపయ్య, బుర్ర కొంరయ్య, గురిజాల రవి, బుర్ర అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 16న జాతీయ లోక్ అదాలత్

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్



మహబూబాబాద్,మార్చి 2,ప్రభాతవార్త

ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా కోర్టులో ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లాలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్టులో కేసులు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలంటే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ కోర్టుల్లో పెండింగ్, వారెంట్ల విషయంలో అధికారులు శ్రద్ధ వహించి కేసులు త్వరితగతిన పరిష్కారం అగుటకు సహకరించాలన్నారు. ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కక్షిదారులు ఖర్చులను, విలువైన సమయాన్ని వృదా చేసుకోకుండా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు ఎస్పి చెన్నయ్య, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ డిసి తిరుపతి, డిఎస్పిలు, సిఐలు, కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, వివిధ పోలీస్ స్టేషన్‌లకు సంబందించిన కోర్టు కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పోరేషన్ రుణాలు విడుదల చేయాలి

మహబూబాబాద్,మార్చి 2,ప్రభాతవార్త



గత 2018నుండి పెండింగ్‌లో ఉన్న ఎస్సి కార్పోరేషన్ రుణాలను తక్షణమే విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి కోరారు. శనివారం నాయకులతో కలసి ఎస్సి కార్పోరేషన్ రాష్ట్ర జనరల్ మేనేజర్ ఆనంద్‌కు, కార్పోరేషన్ జిల్లా అధికారి బాలరాజులకు ఎస్సి కార్పోరేషన్ కార్యాలయంలో సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి కార్పోరేషన్ నుండి నిధులు విడుదల కాకపోవడనంతో నిరుద్యోగులు కూలీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం నిధుల మంజూరిలో నిర్లక్ష్యం చేసిందని నూతన ప్రభుత్వం అయిన ఆ దిశగా ఆలోచన చేసి లబ్ధిదారులకు రుణాలు మంజూరి చేస్తే వారు మెరుగైన జీవితాన్ని గడుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్ర ఎల్లయ్య, కొపల రాజశేఖర్, శాంతికిరణ్, మనోజ్, దేవి, ఉపేందర్, బాలరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

కురవి,మార్చి 2,ప్రభాతవార్త

మండలకేంద్రంలో బాలికల ఆశ్రమ పాఠశాల భవనాన్ని నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు అన్నారు. శనివారం నాయకులతో కలసి భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భవనం శిదిలావస్థలో ఉందని దాంతో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నూతన భవనంలో వసతులు కల్పించి పాఠశాలను నూతన భవనంలోకి మార్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో కలసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొలిపాక వీరేందర్, గణేష్, మహేష్, ప్రణయ్, విక్రమ్, శరత్, వినయ్, రవి తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి 2,50,000 ఎల్ఓసి అందజేత

గార్ల, మార్చి2 ప్రభాతవార్త:



మెదడు నరాల బలహీనతతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేదకుటుంబానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నేనున్నానంటు వైద్యఖర్చుల నిమిత్తం 2లక్షల50వేల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని అందించి బరోసా నిలిచారు. మండల కేంద్రంలోని ముస్లీం బజార్‌కు చెందిన షేక్ షాహిదాబేగం గత15రోజులుగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసకుంటున్న విషయం విదితమే. ఈవిషయమై నిరుపేద కుటుంబానికి బరోసా నిలబడాలని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సొసైటి డైరక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్ చొరవతీసుకొని ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలుసుకొని విషయాన్ని తెలపగానే ఆపదహస్తం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు షేక్ యాకూబ్‌పాష, శ్రీకాంత్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎల్ఓసి పత్రాన్ని అందించి మనోధైర్యం అందించారు.. ఆపదలో ఆర్థిక చేయూత అందించి ఆదుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, సహకరించిన చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్‌కు బాదిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక చేయూత అందించిన తోటిస్నేహితులు

గార్ల, మార్చి2 ప్రభాతవార్త:



తన తోటి స్నేహితుడి భార్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న స్నేహితులు తలోచేయి వేసి ఆర్థిక చేయూత అందించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు తనబాల్య మిత్రుడు షేక్ హుస్సెన్ భార్య షాహిదాబేగం అనారోగ్యంతో గత15 రోజులుగా హైదరాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న మిత్రులు ఆలస్యం చేయకుండా చేయిచేయి కలిపారు. హైదరాబాద్‌లో ఉంటున్న తోటి స్నేహితులు లక్ష్మీశెట్టి రామారావు, తోడేటిశ్రీను, (విశ్వేశ్వరరరావు) పట్టిగ్రూప్ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి మిత్రుడికి బ్యాచ్ తరుపున 31,400రూ.లను అందించి అతిత్వరలోనే కోలుకుంటుందని అధైర్యపడొద్దని మనోధైర్యం అందించారు. అందుకు తోటిమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,మార్చి 2,ప్రభాతవార్త



మరిపెడ మున్సిపాలిటి ప్రజలు సకాలంలో ఇంటిపన్నులు, నల్లా పన్నులు, వృత్తి వ్యాపార లైసెన్స్‌లు చేయించుకొని మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి ఇంటి పన్నులు బకాయి ఉన్న వారికి 90శాతం రాయితీపై బకాయిలు చెల్లించాలన్నారు. ఈ సదవకాశాన్ని పెండింగ్ బకాయిలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన గృహాలు నిర్మించుకునే వారు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. ఎవరైనా అక్రమంగా ఇల్లు నిర్మించుకున్నా, నల్లాలు ఏర్పాటు చేసుకున్నా మున్సిపాలిటి చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది హన్సర్, యాకుపాషా, వీరన్న, అశోక్, నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పోరేషన్ రుణాలు విడుదల చేయాలి

మరిపెడ,మార్చి 2,ప్రభాతవార్త



గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సి కార్పోరేషన్ రుణాలను నూతన ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్సి కార్పోరేషన్ 2018-19, 2020-21కి సంబందించిన లబ్ధిదారులకు సబ్సిడి రుణాలు వెంటనే విడుదల చేయాలన్నారు. గత మూడు సంవత్సరాల నుండి రుణాలు మంజూరైనప్పటికీ సబ్సిడి నిధులు విడుదల చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పేరుతో కాలయాపన చేసిందని అందుకు గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. నూతన ప్రభుత్వం అయినా అట్టి పెండింగ్ సబ్సిడి నిధులను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి 2,ప్రభాతవార్త



ఈ నెల 4న కొమురవెల్లిలో నిర్వహించే మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి జాతీయ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, అన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో గౌడకులస్థుల, గీత కార్మికుల సమస్యలపై చర్చించి సంఘం నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందన్నారు. 5వ తేదీన రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలువడం జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లన్న గుడి ఆవరణలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశానికి గౌడ నాయకులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## శివారు కాలనీ వాసులకు నీటి సమస్య రాకుండా చూస్తాం

మహబూబాబాద్,మార్చి 2,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని శివారు కాలనీల్లో త్రాగునీటి సమస్య రాకుండా చూస్తామని మున్సిపల్ డిఈ ఉపేందర్ ప్రజలకు హామి ఇచ్చారు. శనివారం సిపిఐ నాయకులతో కలసి స్థానిక నున్న నారాయణ నగర్‌ను సందరిర్శంచి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని కాలనీవాసులకు భరోసా కల్పించారు. ఆయన వెంట సూర్ణపు సోమయ్య, సమ్మెట రాజమౌళి, కాలనీవాసులు ఉన్నారు.

# బైక్‌ను ఢీకొట్టిన కారు-ఒకరు మృతి
## మరొకరికి తీవ్రగాయాలు

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

మండలంలోని మర్రిమిట్ట సమీపంలోని రాళ్లవాగు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో నెక్కొండ మండల అలంకానిపేటకు చెందిన కొమ్ము రంజిత్ (24) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన మైదం రాజుకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ గ్రామానికి చెందిన మైదం రాజు మహబూబాబాద్‌లో బట్టల దుకాణం నిర్వహిస్తున్నాడు. కాగా శనివారం రాత్రి అలంకానిపేటకు చెందిన కొమ్ము రంజిత్‌తో కలిసి ద్విచక్రవాహనంపై కొమ్ములవంచ గ్రామం వెళుతుండగా మార్గమధ్యంలోని రాళ్లవాగు సమీపంలో వెనక నుండి వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో రంజిత్ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందగా రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. వైద్య చికిత్సకై అతనిని 108లో నర్సంపేటకు తరలించారు. మృతుడు రంజిత్ మానుకోటలోని ఆర్టీసీ డిపోలో పని చేస్తున్నట్లు తెలిసింది. ప్రమాదానికి కారణమైన కారులోని వ్యక్తులు కారు అక్కడే వదిలి పారిపోయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణిస్తున్నట్లు కూడా ఒక మాట బయటకొచ్చిన క్రమంలో అక్కడికి చేరుకున్న వారు మూడో వ్యక్తి కొరకు పరిసరాల్లో వెతికినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పాముకాటుతో చిన్నారి మృతి

*కేసముద్రం రూరల్,మార్చి2,ప్రభాతవార్త*

పాముకాటుతో ఒక చిన్నారి మృతి చెందిన విషాదకరసంఘటన శనివారం మండలంలోని వెంక్యతండాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని వెంక్యతండాకు చెందిన కున్సోత్ సుధాకర్ 3 సంవత్సరాల కుమార్తె పాముకాటుకు గురై మరణించింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఆసుపత్రికి వెళ్లి ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి పాప మరణానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# సబ్బండ వర్గాల,సంక్షేమ సర్కార్

*ములుగుళ్లపల్లి,మార్చి02,ప్రభాతవార్త :*

సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కళ్లపల్లి రాజు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆరు గ్యారెంటీలో భాగంగా నాలుగు పథకాలను అమలు చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్,తక్కళ్లపల్లి రాజు మాట్లాడుతూ...ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.అధికారం చేపట్టిన అనతికాలంలోనే నాలుగు హామీలను అమలు చేయడం జరిగిందని,బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు.హామీలను అమలు చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు.అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని,గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు అవసరమైన మౌళిక వసతులకై పెద్ద ఎత్తున కృషి చేస్తుందన్నారు.నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలను తీర్చడానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక కార్యచరణతో ముందుకు పోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు క్యాతరాజ్ రమేష్,మహ్మద్ రఫీ,మాజీ సర్పంచ్ తిప్పారపు యుగేందర్,రక్తాని గోపాల్ రావు,బండారి కోంరయ్య,ఎకాంబ రామారావు,గాజుల పరుశురాములు,తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలు,మొసలి కన్నీల్లు

*ములుగుళ్లపల్లి,మార్చి02,ప్రభాతవార్త :*

ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మకుండా,కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ములుగుళ్లపల్లి మాజీ ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలో గృహజ్యోతి,మహాలక్ష్మి పథకాలను పథకాలను ప్రభుత్వం అమలు చేసిన సందర్భంగా జీరో మీటర్ రీడింగ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తుందన్నారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసిన ధాఖలాలు లేవని,ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా..ప్రతిపక్షంలోకి రాగానే మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలపై ప్రేమను ఒలకపోస్తున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగాన నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పిడిసిల్ల ఎంపిటిసి దండె వెంకటేశ్వరరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమార స్వామి,పిఎసిఎస్ డైరెక్టర్ గుండారపు తిరుపతి,ఎలెటి నరసింహా రెడ్డి,పోలంపల్లి శంకర్,దేవునూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి
## అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా
## -ఎంపీపీ మేకల స్వప్న, సిడిపిఓ స్వరూప

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో అంగన్వాడీ టీచర్ల ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొని మహిళ అభ్యున్నత కోసం ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేశామని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ మేకల స్వప్న భీమదేవరపల్లి ప్రాజెక్టు అధికారి స్వరూప సూపర్వైజర్ సుజాత ఐసిపిఎస్ అధికారి సునీత, డిహెచ్‌ఈ డబ్లు కళ్యాణి, ఏఈఓ అధికారి కళ్యాణి హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలు మహిళా దినోత్సవాలను ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని ఎంపీడీవో విజయ్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా బేటీ బచావో బేటీ పఢావో ఆడపిల్లలను రక్షించే బాధ్యత ప్రతి పౌరులతో పాటు ప్రతి కుటుంబ సభ్యులకు ఉందని వారన్నారు. మహిళల అభ్యున్నత కోసం ప్రతి ఒక్కరు పాటుపడి మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి 19 గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ప్రభుత్వ అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




# పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ర్యాలీ

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలందరికీ ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయించాలని శాలిగౌరారంలోని జడ్పీ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలను కేంద్రాల వద్దకు తీసుకువచ్చి తప్పని సరిగా చుక్కలు వేయించాలని వైద్య సిబ్బంది కోరారు. ఈ ర్యాలీలో మండల వైద్యాధికారి శిల్ప, సీహెచ్ఓ వెంకటేశం, పీహెచ్ఎన్ రాములమ్మ, సూపర్‌వైజర్ మరియా, హెల్త్ అసిస్టెంట్ మోలుగురి భాస్కర్, భాగ్యమ్మ, అంజమ్మ పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

*నెక్కొండ, మార్చి 2, ప్రభాతవార్త*

అప్పుల బాధతో మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో శనివారం నెలకొంది.మందపురి భిక్షపతి(48) అనే గీత కార్మికుడు ఆర్థిక ఇబ్బందులు,అప్పుల బాధతో మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం 6 గంటలకు తన ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని మృతి చెందినట్లు మృతుని భార్య అయిన మందపురి సునీత పోలీసులకు ఇచ్చినా ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇట్టి సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పిగా సుధీర్ రాంనాథ్ కేకన్

*మహబూబాబాద్, మార్చి2 ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పిగా సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఎస్పికారాలయంలో శనివారం పదవీబాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు మంచిర్యాల్ రామగుండంలో ఎస్పిగా విధులు నిర్వర్తిస్తు బదిలీపై జిల్లా కేంద్రానికి వచ్చారు. ప్రస్తుతం జిల్లాఎస్పిగా విధులు నిర్వర్తించిన సంగ్రాంసింగ్ పాటిల్ ఐపిఎస్ రాష్ట్ర డిజిపి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంకు పాలాభిషేకం



*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణ సీఎంకు మండల యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. శనివారం ముల్కనూర్ గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడికందుల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు డిఎస్సీ నిరుద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపిన తెలంగాణ సీఎంకు పాలాభిషేకం చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరి ఆదరి రాజేందర్, పోగుల శ్రీకాంత్, జక్కుల అనిల్, పోగుల రాజు, గుడి కందుల వంశీకృష్ణ, గొల్లని మహేష్, మహేష్, ఢిల్లీ ప్రెసిడెంట్ మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని మందుల సామేలు అన్నారు. అడ్డగూడూరు మండలం కోటమర్తి, గట్టుసింగారం గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యరంగానికి ప్రాధాన్యతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిప్పలపెల్లి బాలు, మద్ది సత్తయ్య, ఎంపీటీసీ పాశం యాదమ్మ సత్యనారాయణ, నాయకులు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఇటికల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, సోమన్న, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి వేడుకలకు సిద్ధమవుతున్న శివాలయం

## మూడు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు

## కరపత్రాలు ఆవిష్కరించిన ఆలయ కమిటీ

గూడూరు, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త)

గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం మహాశివరాత్రి వేడుకలకు సిద్ధమవుతోంది. ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు మొదలుపెట్టింది. శివపార్వతులు విగ్రహాల రూపంలో దర్శనమిచ్చే అరుదైన శివాలయాల్లో గూడూరు శివాలయం ఒకటి. దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేక ప్రాశస్త్యం కలిగి ఉన్న ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసోత్సవాలు, మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తున్నది. మహాశివరాత్రినాడు ఒక్కరోజు మాత్రమే



ఆలయంలో పండుగ జరుపుకునే స్థాయి నుండి క్రమేపి ఆలయ అభివృద్ధితో పాటు ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించుకునే స్థాయికి చేరుకుంది. అనేక మంది దాతలు, ధార్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగిన



వారు, భక్తులు, ఉత్సాహవంతులైన యువకుల సహాయ సహకారాలతో ఆలయ ఉనికిని దినదినప్రవర్ధమానం చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి వేడుకలను ఈనెల 6 నుండి ప్రారంభించనున్నారు. రెండు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో నిత్య హోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. ఈ వేడుకల పరంపర ఆరోజు అర్ధరాత్రి వరకు ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆలయ నిర్వహణ, ఉత్సవాల నిర్వహణ నేపథ్యంలో ఆర్థిక వనరులను సమకూర్చుకునే దిశగా ఆలయ కమిటీ కార్యాచరణ రూపొందించుకుంది. ప్రత్యేకంగా విరాళాల సేకరణతో మరో అవకాశాన్ని కూడా భక్తుల ముందుకు తెచ్చారు. ఆలయానికి రూ.5016లు ఆపైన అందజేసిన వారి గోత్రనామాలతో యేదాది కాలం పాటు గుడిలో నిత్యార్చన, ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం, రూ.2016లు ఆపైన సమర్పించుకునే భక్తులకు కూడా వారి పేరున నిత్యార్చన ఉంటుందని ప్రకటించారు.




# జాతీయ పెసా సదస్సులో పాల్గొననున్న ఎంపిపి

గంగారం, మార్చి 2, (ప్రభాతవార్త)



జార్ఖండ్ రాష్ట్రంలో ఈనెల 4 నుండి రెండు రోజుల పాటు నిర్వహించనున్న పెసా చట్టం సదస్సులో గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు పాల్గొననున్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ సదస్సులో పాల్గొనేందుకు ఎంపిపికి ఆహ్వానం అందింది. ఏజెన్సీ ప్రాంతంలో పంచాయతీరాజ్ సంస్థలలో పెసా చట్టం అమలు, దాని పటిష్టతపై అవగాహన కలిగించేందుకు ఏర్పాటు చేస్తున్న ఈ సదస్సుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒడిషా రాష్ట్రాల నుండి హాజరవుతున్నట్లు ఎంపిపి తెలిపారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క సహకారంతో తనకు ఈ అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు.

# ఆలయ అభివృద్ధికి నిధుల విడుదల ఆనందదాయకం

గంగారం, మార్చి 2, (ప్రభాతవార్త)

మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయ అభివృద్ధికి మంత్రి సీతక్క నిధులు మంజూరు చేయడం ఆనందదాయకంగా ఉందని ఆలయ కమిటీ చైర్మన్ సైప సురేష్‌తో పాటు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈనెల 1న మంత్రి సీతక్క తన పర్యటనలో భాగంగా కోదండరామాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధి కొరకు రూ.10 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించేందుకు ముందుకొచ్చి తన వంతు సాయమందించిన మంత్రి సీతక్కకు కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్‌తో పాటు వైస్ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, సభ్యులు ఉన్నారు.

# ప్రశాంత్‌నగర్‌లో ఆయుష్ ఫార్మసీని ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే

ప్రభాతవార్త- సుబేదారి:



61వ డివిజన్ ఎన్ఐటీ ఎదురుగా ప్రశాంత్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్ ఫార్మసీని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుష్ ఫార్మసి నిర్వాహకులు సయ్యద్ పర్వేజ్, అఫ్జల్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఖుస్రు పాషాను సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్వయం కృషితో ఎదగాలని అన్నారు. ఎవరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడి షాప్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, సయ్యద్, అఫ్సర్, మహమ్మద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంకు పాలాభిషేకం

భీమదేవరపల్లి (ప్రభాతవార్త):

తెలంగాణ సీఎంకు మండల యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. శనివారం ముల్కనూర్ గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడికందుల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు డిఎస్సీ నిరుద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపిన తెలంగాణ సీఎంకు పాలాభిషేకం చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ ఆదరి రాజేందర్, పోగుల శ్రీకాంత్, జక్కుల అనిల్, పోగుల రాజు, గుడి కందుల వంశీకృష్ణ, గొల్లని మహేష్, మహేష్, ఢిల్లీ ప్రెసిడెంట్ మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కేసముద్రంరూరల్,మార్చి2,(ప్రభాతవార్త)

మండలంలోని కల్వల ఎంపిపిఎస్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవోగా వరుణ్‌తేజ్, ప్రధానోపాధ్యాయురాలిగా అరిపెల్లి ఉషశ్రీ, విద్యార్థులతో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కల్వల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాగయ్య, లక్ష్మీనారాయణ, గోవర్ధన్, సుమలత, స్వరూప, ఉమేశ్వర్, సాంబరాజు, శ్రీమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలపై ఉక్కుపాదం

కేసముద్రం, మార్చి 2, (ప్రభాతవార్త)




కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నదని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ ఆరోపించారు. కేసముద్రంలో శనివారం జరిగిన ట్రాన్స్‌పోర్టు హమాలీ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు అనేక సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని, చట్టాల సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను కాలగర్భంలో కలపాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్పోరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు లింగస్వామి, నల్లగొండ వెంకన్న, మౌలానా, చంద్రయ్య, రమేష్, వెంకన్న, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# నేటి పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొనాలి

## -కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు కుమరస్వామి

నడికూడ,(ప్రభాతవార్త):



నడికూడ మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించే నేటి పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి కోరారు. చిన్నారుల్లో అంగవైకల్యాన్ని నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటా

## -నాగుర్ల వెంకన్న

నడికూడ,(ప్రభాతవార్త):

ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న అన్నారు. హన్మకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో ఉద్యమకారుడు మొర్రి జగన్ తండ్రి మొర్రి కొమురయ్య అనారోగ్య కారణాలతో శనివారం ఉదయం మృతి చెందగా విషయం తెలుసుకున్న నాగుర్ల వెంకన్న మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. జగన్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. జెండా రజేష్, టీఆర్ఎస్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వేణు, నాగుర్ల యువసేనా నాయకుడు, ఆరె సంక్షేమ సంఘం నడికూడ మండల అధ్యక్షుడు లోకటి నగేష్, రైతు సంక్షేమ నాయకుడు రాజు, దేవేందర్, రంజిత్ ఉన్నారు.

# ఎన్నికల విధులకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి :

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు నోడల్ అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులపై భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు విడుదల చేసిందని వాటిని నోడల్ అధికారులకు పంపడం జరిగిందన్నారు. ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహించేందుకు జిల్లాలో 12మంది మాస్టర్ ట్రైనర్లు ఉన్నారని, మహబూబాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, డోర్నకల్ నియోజకవర్గానికి సంబందించి మరిపెడ మోడల్ స్కూల్లో శిక్షణ తరగతుల ఏర్పాటుకు సిద్దంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల అబ్జర్వర్లకు మోడల్ అధికారులుగా జిల్లా వ్యసాయశాఖ అధికారితోపాటు ఎస్పి కార్పోరేషన్ ఈడికి విధులు కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల విధులకు కావాల్సిన వాహనాలను సమకూర్చాలని ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా 18సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు పొందేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. ముందుగా ఓటు హక్కు తక్కువగా ఉన్న ప్రాంతాలలో దృష్టిపెట్టి ఓటర్లను చైతన్య పరుచాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు చేపట్టే ప్రచారం వ్యయంపై నమోదు చేయడంలో అధికారులు అవ గాహన పొందాల న్నారు. ఎన్నికలలో ప్రజలు అందజేసే పిర్యా దులు అవసరమైన సమాచారం తెలిపేందుకు సలహాలు అందించేందుకు కంప్లైంట్ సెల్‌ను ఏర్పాటు చేసేందుకు సిబ్బంది సామాగ్రి ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్‌శాఖ అధికారులు వలనర్బుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేవంలో అధనపు ఎస్పి చెన్నయ్య, జెడ్పిసీఈవో రామాదేవి, డిఆడ్డివో పురుషోత్తం, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైద్య కళాశాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్(మట్టేవాడ), మార్చి 2 ప్రభాతవార్త :*

నర్సంపేట జిల్లా ఆస్పత్రిలో మెడికల్ కళాశాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మాణంలో ఉన్న 250పడకల జిల్లా ఆస్పత్రి నర్సంపేట పనుల పురోగతిపై ఆస్పత్రిలో





తాత్కాలికంగా మెడికల్ కాలేజీ నిర్వహణకు మౌళిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర మ్యాప్‌ను పరిశీలించి బ్లాక్ వైస్ ఆస్పత్రి, మెడికల్ కళాశాల నిర్వహణపై తగు సూచనలు చేశారు. మిగిలిన ఫర్నిషింగ్ పనులు వేగవంతంగా పూర్తిచేసి వైద్య కళాశాల తరగతులు, ఆస్పత్రి ఏప్రిల్ నెలలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 250పడకలతో నిర్మాణం ఉన్న నర్సంపేట జిల్లా ఆస్పత్రిలోని 3బ్లాక్‌లలో ఒక బ్లాక్ వైద్యకళాశాల కొరకు, 2బ్లాక్స్‌లతోపాటు నర్సంపేట ఏరియా ఆస్పత్రిని ఆస్పత్రికి వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కిషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి 70 ఆలయాల విద్యుద్ధీకరణ

**-మేయర్ గుండు సుధారాణి**

*వరంగల్ మున్సిపాలిటీ, మార్చి 2 ప్రభాతవార్త :*

బల్దియా పరిధిలోగల ఆలయాల్లో కార్పోరేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాటు చేయాలని నగరమేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ఈనెల 8వ తేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రేటర్‌పరిధిలోని సుమారు 70ఆలయాల్లో విద్యుద్ధీకరణ చేయాలని అన్నారు. ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని, భక్తులకు మంచినీటి వసతి కల్పించాలని, వీటితోపాటుగా శానిటేషన్ పక్కాగా జరగాలని, ఆలయాల ప్రాంతంలోగల అప్రోచ్ రోడ్డు



సరిగా ఉన్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈలు కృష్ణరావు, ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ సంజయ్, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు దయానంద్, సారంగం, ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినానికి
# ఏర్పాట్లను పూర్తి చేయాలి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హన్మకొండలోని చారిత్రాత్మకమైన వెయ్యి స్థంబాల దేవాలయం, మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి దేవాలయాల్లో ఈ నెల 7వ తేది నుండి 11వ తేది వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను సిద్దం చేయాలని హన్మకొండ జిల్లా అధనపు కలెక్టర్ రాధిక గుప్తా, వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వాహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, సాంస్కృతిక శాఖ, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, కూడా, రోడ్డు భవనాలు, తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయంపై అధనపు కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్దశుక్లా, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ట్రైని ఐపీఎస్ శుభంనాగరాలే, డీఆర్వో వై.వి.గణేష్, వెయ్యి స్థంబాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, మెట్టురామలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు అభిలాష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



# నేడే సదరం స్లాట్ బుకింగ్

*మహబూబాబాద్,మార్చి 2,ప్రభాతవార్త*



సదరం ధృవీకరణ పత్రాలకు అర్హులైన వారు నేడు స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న దివ్యాంగులకు ఈ నెల 6,20వ తేదీలలో వైకల్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ నెల 13,27తేదీలలో రెన్యూవల్‌కు స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందాలనుకునే వారు ముందుగా సమీపంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రంలో డాక్టర్లచే వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ కొరకు సమీపంలో చార్జి కింద రూ.35 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## మహాశివరాత్రి గోడప్రతిని
## ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్‌బాబు

*కాళేశ్వరం, మార్చి 2, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో మార్చి 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల గోడప్రతిని శనివారం ఐటీ, పరి శ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్ర మంలో ఆలయ ఇంచార్జ్ ఈఓ ఎడ్ల మారుతి, వేద పండితులు వైకుంఠ పాండా, ముఖ్య అర్చకులు పనకంటా పనీంద్ర శర్మ, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల భూసేకరణ
# పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్(మట్టేవాడ), మార్చి 2 ప్రభాతవార్త :*



జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో రెవెన్యూ, ఇరిగేషన్, రైల్వే, జాతీయ రహదారి అధికారులతో భూసేకరణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులు ఎన్‌హెచ్ 163 వరంగల్ నుంచి ఖమ్మం, అలాగే కాజీపేట నుంచి విజయవాడ మధ్యన థర్డ్‌లైన్ నిర్మాణానికి భూసేకరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. లాండ్ అక్విజేషన్ పెండింగ్ పనులు అన్ని త్వరితగతిన పూర్తికావాలని, పురోగతిపై వారంలోగా సమీక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, కుడా ప్రాజెక్టు అధికారి అజిత్‌రెడ్డి, ఇరిగేషన్ ఈఈలు సాల్మన్, ఆంజనేయులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులను అన్యాయం చేస్తున్న యాజమాన్యం

*భూపాలపల్లి, మార్చి02, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి అధికారులు కార్మిక సంఘాలతో చేసుకున్న అగ్రిమెంట్స్, వాటి అమలుకు ఉన్నత స్థాయి యాజమాన్యం జారీ చేసిన సర్క్యూలర్‌లను అమలు చేయకుండా తిరస్కరిస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి ఏరియా బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేటికే 2లో పనిచేస్తున్న ఐత రవీందర్‌రెడ్డి అనే కార్మికుడు జేబిసిసిఐ అగ్రిమెంట్‌కు అనుగుణంగా తన పుట్టినతేదీని సవరించాలని కోరుతూ 2012 నుండి స్థానిక యాజమాన్యంతో పోరాడుతున్న క్రమంలో 2013లో అతన్ని ఏరియా ఏజ్ అసెస్‌మెంట్ కమిటీ పిల్చి ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ వాస్తవికత నిర్ధారించినా ఇప్పటిదాకా అతని పుట్టిన తేది ప్రకారం సర్క్యూలర్‌కు అనుగుణంగా మార్చలేదని అన్నారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా కార్మికులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కోర్టు మెట్లు ఎక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంను యూనియన్ కార్పోరేట్ అధికారుల దృష్టికి తీసుకుపోగా ఏజ్ అసెస్‌మెంట్ కమిటీ ద్వారా రిపోర్టు పంపాలని జీఎం పర్సనల్ ఆదేశాలు జారీ చేసినా సర్క్యూలర్‌కు భిన్నంగా అపెక్స్ మెడికల్ బోర్డుకు పంపి దురుద్దేశ్య పూర్వకంగా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ ప్రారంభమైన నాటి నుండి భూపాలపల్లి ఏరియాలో విపరీతమైన అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, జీఎం కార్యాలయం కేంద్రంగా అక్రమాలు జరుగుతున్నాయని, గతంలో దయ్యాల శంకర్ అనే కార్మికుని విషయంలో ఇదే జరిగిందని అన్నారు. భూపాలపల్లి ఏరియాలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని మోటపలుకుల రమేష్ యాజమాన్యంను డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

*కాళేశ్వరం, మార్చి 2, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామ పంచాయతీలో దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలుగుల గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌లను పంచి పెట్టారు. సింగిల్ విండో డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు శంకర్, మచ్చ కిష్టయ్య, మాజీ సర్పంచ్ ఒద్ది చంద్రయ్య, మచ్చ రాజయ్య, మంద సురేష్, ముత్యాల రవి, జిల్లాల సంతోష్‌లు పాల్గొన్నారు.

## లకుపతి దీదీ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

*చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త*



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు ఖుర్షిద్ హైమ అధ్యక్షతన లకుపతి దీదీ శిక్షన కార్యక్రమాన్ని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళలు లక్షాధికారులు అయ్యే విధంగా ప్రాజెక్టు పరంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడం ద్వారా భారతదేశ ఆర్థిక ప్రగతిలో మహిళలు క్రియాశీలకం కావాలనే ఉద్దేశంతో జాతీయ స్థాయిలో లక్పతి దీదీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎర్రబెల్లి వేణు, ఏపీఎం వీవోఏలకు శిక్షనలో జీనవోపాధులను గుర్తించారు. వాటిని మెరుగుపరచడం. అదనపు ఆదాయాల కోసం ప్రాజెక్టుపరమైన శిక్షణ, సహకారం, మొదలగు అంశాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సమన్వయంతో వీవోఏలు లకుపతి దీదీ సంబందించిన ప్రణాళికలను తయారు చేసి, ప్రాజెక్టుకు సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టుపరమైన అంశాలలో మండలం 100 శాతం సాధించిందని, ఇదే స్పూర్తితో లోకోస్ పూర్తి చేయాల్సిందిగా ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, సుజాత, శ్రీలత, సమైక్య సిబ్బంది, పుప్పాల రజిత, ఉమా, వీవోఏలు సుధా, మంజుల, అస్మా, జ్యోతి, శ్యామ్, మహేందర్, రమేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేట ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త*



మండలంలోని ఖాదర్‌పేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒరుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ వేడుకల్లో డీఈవోగా సాదు మేధా, ఎంఈవోగా బొమ్మకంటి రాజేష్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలుగా కుమారి కొంకటి వెన్నెల, ఉపాధ్యాయులుగా బిల్ల సుస్మిత, కుమారి పసునూరి మహాన్వత, కుమారి పల్లవి, మేడిద అశ్విత, మంద అశ్విత, పీఈటీగా సాదు అక్షయప్రియ, అటెండర్‌గా బొమ్మకంటి మింటులు వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు. ఉత్త ప్రతిభ కబర్చిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్‌సుందర్‌యాదవ్, ఈక నర్సయ్య, ఆర్ ఉమాశంకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

*దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త*



నిరుపేద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గీతారాణి అన్నారు. మండల ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో శనివారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న ప్రతి నిరుపేద మధ్యతరగతి మహిళలను గుర్తించి లక్షాధికారులను చేయుటకు నైపుణ్యాలకు అనుగుణంగా వ్యాపారం చేసుకొనుటకు బ్యాంకుల ద్వారా స్త్రీ నిధి, కావాల్సిన పెట్టుబడి రుణాలను స్వయం సహాయక సంఘ సభ్యులకు అందిస్తారన్నారు. లకపత్ దీదీ అనే పథకం భారతదేశంలో పార్లమెంట్‌లో చర్చించి ఆమోదం పొందపర్చడమైనదన్నారు. ఈ పథకం క్రింద ప్రతి సభ్యురాలుకు ఐదు లక్షల రూపాయల వరకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణం పొందుటకు ప్రభుత్వాలు అవకాశాలు కల్పించుటకు నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాజ్‌కుమార్, ఎంఎస్ కోఆర్డినేటర్ సుధాకర్, సీసీలు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల బోర్డులో నాలుగు ఉద్యోగాలు సాధించిన గుంటి సాహితి

*నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర గురుకుల బోర్డు చేపట్టిన నియమకాలను నర్సంపేట పట్టణానికి చెందిన గుంటి సాహితి నాలుగు ఉద్యోగాలు సాధించింది. టీజీటీ, పీజీటీ, జూనియల్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాలు సాధించిన సందర్భంఉ లీడ్ లైబ్రెరి వ్యవస్థాపకులు ప్రభుత్వ ఉపాధ్యాయులు కాసుల రవికుమార్ దంపతులు సాహితిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సాహితి మాట్లాడుతూ నేను ఈ ఉద్యోగాలు సాధించడానికి నాకు మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయులు నా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అందరి ప్రోత్సాహంతో సాధ్యమైందని అన్నారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య నర్సంపేట పట్టణంలో వీనడమ్ హైస్కూల్ నేర్పిన క్రమశిక్షణతో గౌలు దొడ్డి సొసైటితో కాలేజీ విద్యను, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సీయూ)లో ఉన్నత విద్యను పూర్తి చేసి పోటీ పరీక్షలో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యావంతులైన మా తల్లిదండ్రులు అన్నయ్య సహకారం ముఖ్యమైనవి చెబుతు విద్యార్థులుగా మనం స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివితే సాధ్యం కానిది లేదన్నారు.

## నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో పది పరీక్షా కేంద్రాన్ని కొనసాగించాలి

*నల్లబెల్లి, మార్చి 2, ప్రభాతవార్త*



నల్లబెల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కొనసాగించాలని ఎబీవీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నల్లబెల్లి తహసీల్దార్‌కి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రంలోని గత పది సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థులు ప్రాథమిక, ఉన్నత పరీక్షలు గతంలో రాసారని, అలాంటి పాఠశాలలో సరిగ్గా వసతులు లేవని వేరొక ప్రైవేటు పాఠశాలకు పదో తరగతి పరీక్షా కేంద్రం కేటాయించడంలో విద్యాశాఖ అధికారుల ఆంతర్యం ఏమిటని అన్నారు. మన ఊరు మన బడి ప్రణాళికలో నల్లబెల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మెరుగైన సదుపాయాలు గత సంవత్సరం నిధులు కేటాయించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యార్థులకు బెంచులు, స్కూల్ చుట్టూ ప్రహరీగోడ నిర్మించారు. అలాంటి స్కూల్లో ఎలాంటి వసతులు లేవని పరీక్షా కేంద్రం తీసుకోవడం చాలా బాదాకరమని అన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రం నిర్వహించాలని అన్నారు. లేని పక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

### -పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

*దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త*



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో అరుందతి అన్నారు. మండలంలోని మైసంపల్లి, ముద్దునూరు, స్వామిరావుపల్లె గ్రామాల్లో శనివారం వన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన నర్సరీలలో ఎన్ని మొక్కలను పెంచుతున్నారు. ఎన్నిబ్యాగులను ఫిల్లింగ్ చేశారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు అన్ని రకాల మొక్కలను అందే విధంగా చేయాలన్నారు. వన సేవకులు మొక్కలను చావకుండా చూసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు అనిల్, పులి రఘుపతి, ప్రదీప్, వన సేవకులు పాల్గొన్నారు.